1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

బుధవారం | ఏప్రిల్ 24 , 2024 | www.navatelangana.com

గురుకుల ప్రవేశ పరీక్షలో సత్తా చాటిన తేరట్‌పల్లి విద్యార్థులు

నవతెలంగాణ-చండూరు

ఇటీవల విడుదలైన గురుకులాల ఉమ్మడి ఐదో తరగతి ప్రవేశ పరీక్షలో తమ పాఠశాల నుండి 13 విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో ఏడుగురు విద్యార్థిని విద్యార్థులు మొదటి పేజ్లో సీటు సాధించడం సంతోషకరమని పాఠశాల పోటీ పరీక్షల శిక్షకుడు ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాంనాయక్ పేర్కొన్నారు. బరిగేల మణివర్ధన్, బండ కృతిక,బరిగేలా వర్ధన్ కుమార్, పగిళ్ల ఆరాధ్య, దేండే సంధ్య, వరికుప్పల మనోజ్ఞ,బొట్ట వంశిక లు సీటు సాధించారని పేర్కొన్నారు. మంగళవారం ప్రతిభకనబర్చిన విద్యార్థులను ఉన్నా.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సధాకర్ రెడ్డి ఉపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం,వెంకటేశ్వరరావు, నరసింహ,రాణి, సాయిరాం, మల్లేశం, వెంకటేశ్వర్లు అభినందించారు.

చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని , గెలుపు దిశగా అన్ని నియోజకవర్గాల్లోని ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజక వర్గంలో అత్యధిక మెజారిటీ ఇచ్చి ఎంఎల్ఏ వేముల వీరేశంకి మంచి పేరు తీసుకొచ్చేలా అందరు కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మదాసు నర్సింహ, యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లా పృధ్వీరాజ్, శ్రీపతి గణేష్ మదాసు విజయ్, జిల్లా చిన్న శివ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుంట్లలో సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్‌కు బ్రహ్మరథం

నవతెలంగాణ-మునుగోడు

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ప్రచారం సోమవారం రాత్రి మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. జహంగీర్‌ను గజమాలతో సన్మానించారు. గ్రామంలో వాడవాడలా డిజె సౌండ్ బాక్స్ లతోపాటు కోలాట డప్పు బృందాలతో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా అభ్యర్థి జహంగీర్ మాట్లాడుతూ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా ఉన్న బూర నర్సయ్య గౌడ్ భువనగిరి పార్లమెంటు పరిధిలో చేసిన అభివృద్ధి చూయించి ప్రజల్ని ఓట్లు అడగాలని అన్నారు . ఎంపీగా ఐదు సంవత్సరాలు అవకాశం ఇస్తే అభివృద్ధి చేయని బూర నర్సయ్యకు ఈ ఎన్నికల్లో ఓటు అడిగి అర్హత లేదని అన్నారు . బీఆర్ఎస్ , కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థులు భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఏ నియోజకవర్గంలో ఏ సమస్యలు ఉన్నాయో తెలియని అవగాహన లేని వ్యక్తులన్నారు. 35 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై



ప్రశ్నించే గొంతుగా ప్రజా ఉద్యమాలలో ఉండి పోరాడిన తమకు ఒక్కసారి అవకాశం ఇస్తే నాయకునిగా కాదు సేవకునిగా పనిచేస్తానని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రజల కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. భువనగిరి పార్లమెంట్ ఏర్పడిన 2009 ఎన్నికల నుండి సీపీఐ(ఎం) పోటీ చేస్తుందన్నారు. అందుకే నిరంతరం నిజాయితీగా, నికరంగా, అవినీతికి తావులేకుండా ప్రజాసమస్యలపై పోరాడే తమ ను ఆశీర్వదించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున , పాలడుగు ప్రభావతి , ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ , రాష్ట్ర నాయకులు గడ్డం వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు వెంకట రమణారెడ్డి, పద్మ , కొండ వెంకన్న , మునుగోడు మండల కార్యదర్శి మిర్యాల భరత్, సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు, నారగోని నరసింహ, బొందు అంజయ్య ,మాజీ సర్పంచ్ సింగపంగా గౌరయ్య, పగిళ్ల పరమేష్, కట్ట అంజనేయులు, పగిళ్ల మధు, కట్ట లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేడు మిర్యాలగూడలో ..

కేసీఆర్ రోడ్ షో

- భారీ ర్యాలీ... బహిరంగ సభ
- విజయవంతం చేయాలి: మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



నవతెలంగాణ-మిర్యాలగూడ

జరగనున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర (పోరుబాట) బుధవారం మిర్యాలగూడలో ప్రారంభం కానుంది. లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని ఇక్కడి నుంచి ప్రారంభించి క్యాడర్లో నూతన ఉత్తేజం తీసుకురానున్నారు. నేడు మిర్యాలగూడలో బస్సు యాత్ర ప్రారంభమై మే 10వ తేదీన సిద్ధిపేటలో ముగింపు కానుంది. కేసీఆర్ పలు జిల్లాలో రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహిస్తారు. అందులో భాగంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడలో బుధవారం సాయంత్రం 5:30గంటలకు ఈ యాత్ర ప్రారంభం కానుంది. తొలత రైతులు, మహిళలతో చర్చిస్తారు. అనంతరం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి రాజీవ్ చౌక్ వరకు జరిగే భారీ ర్యాలీ లో పాల్గొని రోడ్ షో చేయనున్నారు. స్థానిక రాజీవ్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో కేసీఆర్ ప్రసంగించనున్నారు. ప్రధానంగా కేంద్రంలోని బీజేపీ 10 ఏండ్ల లో తెలంగాణ కు చేసిందేమిటి...? ఇచ్చిందేమిటి...? అనే విషయాలను ప్రజల వివరించి ఆ పార్టీని ఎండగడ్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లపై నిలదీయడం....బీఆర్ఎస్ పార్టీనే రాష్ట్రానికి రక్ష అనే విషయాలను ప్రజలకు వివరించి చైతన్యపర్చనున్నారు. అనంతరం రాత్రి 7 గంటలకు సూర్యాపేటలో జరిగే రోడ్ షోలో పాల్గొంటారు. అక్కడే బస చేస్తారు. ఈనెల 25 సాయంత్రం 6 గంటలకు భువనగిరికి చేరుకుని అక్కడ రోడ్ షో చేసి రాత్రి ఎర్రవల్లిలో బస చేస్తారు. అనంతరం 26న మహబూబ్ నగర్‌కు బస్సు యాత్ర వెళ్లనుంది.

కేసీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలి

మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు

నేడు సాయంత్రం మిర్యాలగూడలో జరిగే కేసీఆర్ రోడ్ షో ను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. సాయంత్రం 4 గంటలకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్దకు నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. బస్టాండ్ నుండి రాజీవ్ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు, రాజీవ్ చౌక్ వద్ద రోడ్ షోలో కేసీఆర్ ప్రసంగిస్తారని తెలిపారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు అన్ని వర్గాల ప్రజలు పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

దుకాణలపై దాడులు

- నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని కొన్ని దుకాణాలను మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ ఆధ్వర్యంలో నిషేధిత ప్లాస్టిక్ వినియోగంపై తనిఖీ నిర్వహించి సుమారు 30 కిలోల ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని ఇస్లాంపురలోని కిరాణా షాపులు, ఇతర చిన్న దుకాణాలను తనిఖీ చేసి 120 మైక్రోన్ కంటే తక్కువ సాంద్రత ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను వినియోగించవద్దని దుకాణదారులకు మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు. మొదటి తప్పుగానిషేధిత కొంత ప్లాస్టిక్ సంచులు స్వాధీనం చేసుకున్నామని రెండోసారి కనిపిస్తే జరిమానా, కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా మామిడి పండ్లు నిల్వ చేసే మండిలను తనిఖీ చేశారు. ప్రకృతి పరంగా పండిన మామిడి పండ్లను విక్రాయించాలని కోరారు. ఆయన వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ కిరణ్ తదితరులున్నారు.



మట్టిని తరలించొద్దని రైతుల ఆందోళన

నవతెలంగాణ-మిర్యాలగూడ

మట్టిని తరలించొద్దని మిర్యాలగూడ నీటిపారుదల శాఖ డీఈ కార్యాలయం ముందు దామరచర్ల మండలం దిలావర్ పూర్ గ్రామ రైతులు మంగళవారం ఆందోళనకు దిగారు. నిబంధనల మేరకు చెరువు మట్టిని రైతుల పంట పొలాలకు కేటాయించకుండా అక్రమంగా దళారులకు అనుమతి ఇస్తున్నారని ఆరోపించారు. మూడు నెలలుగా పట్టదారు పాస్ పుస్తకాలతో చెరువు మట్టి కోసం దరఖాస్తులు చేసుకున్న రైతులకు ఇవ్వకుండా దళారులకు ఎట్లా అనుమతి ఇస్తారని అధికారులతో వాగ్వాదానికి దిగారు.. అధికారుల కారుకు అడ్డంగా బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు అధికారులు కుమ్మక్కై అక్రమంగా చెరువు మట్టి దందాకు పాల్పడుతున్నారని పలువురు రైతులు పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఉన్నత స్థాయి అధికారులు తగిన విచారణ జరిపి రైతుల పంట పొలాలకు చెరువు మట్టి తరలింపు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



రఘువీర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి


నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి బుధవారం నామినేషన్ వేస్తారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నామినేషన్ సందర్భంగా ఉదయం 9 గంటలకు నల్లగొండ పట్టణం వీటి కాలనీలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే పూజా కార్యక్రమంలో అభ్యర్థి రఘువీర్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ మంత్రులు కుందూరు జానారెడ్డి, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతి, బాలు నాయక్, కుందూరు జైవీర్ రెడ్డి,బత్తుల లక్ష్మారెడ్డిలు పాల్గొంటారని పేర్కొన్నారని తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం స్వామి వివేకానంద విగ్రహం నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా క్లాక్ టవర్ సెంటర్లో పార్టీ శ్రేణుల ఉద్దేశించి మంత్రులు, మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రసంగిస్తారని పేర్కొన్నారు. అనంతరం 12:30 గంటలకు నామినేషన్ వేస్తారని తెలిపారు.నామినేషన్ సందర్భంగా నిర్వహించే ర్యాలీకి పార్టీ శ్రేణులంతా ఉదయం 9 గంటల వరకు చేరుకోవాలని సూచించారు.

ఇటుక బట్టీలను తొలగించాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని శ్రీనివాస్ నగర్ గ్రామ శివారులో ఉన్న ఇటుక బట్టీలను తొలగించాలని ఆ గ్రామ కాలనీవాసులు బుధవారం తహసిల్దార్ హరిబాబుకు వినతిపత్రం సమర్పిం చారు. గ్రామ శివారులో సుమారు 500 పైగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నాయని, అందులో వెళ్ళడానికి దారి లేదన్నారు. దాని సమీపంలో సుమారు 300 ఇండ్లు ఉన్నాయని, అక్కడ పెద్ద ఎత్తున ఇటుక పట్టి ఉండడం వల్ల ప్రతిరోజు బూడిద వస్తుందని తెలిపారు. ఆహారం, నీళ్లలో బూడిద కలుషిత మై చర్మ వ్యాధులు వస్తున్నాయని వాపోయారు. గతంలో ఇటుక బట్టిలు తోలగించాలని అనేకసార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోలేదన్నారు. వెంటనే ఇటుక బట్టీలను తొలగించి మా ఆరోగ్యాలను కాపాడాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు వెళ్లేందుకు దారి చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



గులాబీ జెండానే తెలంగాణకు శ్రీరామరక్ష

- సీఎం రేవంత్ బూతులు తిడుతూ.. అబద్ధాలు ఆడుతూ కాలం వెలదీస్తున్నాడు
- నీళ్లు ఇవ్వలేని దద్దమ్మలు జిల్లా మంత్రులు
- మాజీమంత్రి జగదీశ్ రెడ్డి



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్గొండ పార్లమెంటు లో జెండా ఎగరేస్తామని, ప్రజల్లో ఉత్సాహం కనిపిస్తుందని, గులాబీ జెండానే తెలంగాణ కు శ్రీరామ రక్ష అని, పూటకో మాట మార్చే పార్టీ కాంగ్రెస్ అని ప్రజలకు అర్థం అయిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నల్లగొండ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి మంగళవారం రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, బొలంమల్లయ్య యాదవ్ లతో కలిసి హాజరయ్యారు. నామినేషన్ అనంతరం కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ రుణమాఫీ పై మాట మార్చి అన్నదాతలను నిలువునా మోసం చేసింది కాంగ్రెస్సే అన్నారు. సీఎం రేవంత్ బూతులు తిడుతూ, అబద్ధాలు ఆడుతూ కాలం వెల్లిబుచ్చుతూన్నాడన్నారు. డిప్యూటీ సీఎం భట్టి రుణమాఫీకి అంతా తొందర ఎందుకని అంటున్నాడని, నీళ్ల ఇవ్వలేని దద్దమ్మలు జిల్లా మంత్రులు అని ఫైర్ అయ్యారు. ప్రజల్లో వస్తున్న స్పందన చూస్తే బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు తథ్యమని తెలుస్తోందని ధీమా వ్యక్తంచేశారు. కేసీఆర్‌కు మాత్రమే ఓటు అడిగే హక్కు ఉందన్నారు. వంద రోజుల్లో నే కాంగ్రెస్ ప్రభుత్వం మీద తీవ్ర వ్య తిరేకత ఆరంభమైందని చెప్పారు. డిసెంబర్ 9 తేదిన 6 గ్యారంటీల అమలు చేయడంలో విఫలం చెందారని ఆరోపించారు.ఎన్నికల కు ముందు రైతు బంధు ఆపిన ఘనులు వీళ్ళేనని, రుణమాఫీ ఏమైందీ, హామీల అమలుపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలోనే అబద్ధాలు చెప్పారని గుర్తు చేశారు. రైతులు ఎండిన పంటల గురించి, రైతు బంధు గురించి ప్రశ్నిస్తే చెప్పుతో కొట్టండి అన్నటువంటి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. 100 రోజుల్లోనే 200 రైతుల ఆత్మహత్యలు జరిగినందుకు, ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ఉండి 2 లక్షల ఎకరాలు ఎండినందుక ఓటు వేయాలా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. నాగార్జునసాగర్ లో 508 లెవల్ ఉన్న ఎడమ కాలువ పరిధిలో సాగు నీరు ఇచ్చామని, మీరు మాత్రం రైతులకు ఇస్తామన్న బోనస్ వ్యాపారులకు ఇస్తున్నారని విమర్శించారు. మిల్లర్ల నుంచి డబ్బులు వసూలు చేయటంతోనే తక్కువ ధరకు ధాన్యం అమ్మల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కేసీఆర్ ఏ మొహం పెట్టుకొని నల్ల గొండ జిల్లాకు వస్తాడని మంత్రి కోమటిరెడ్డి అనడం సిగ్గు చేటన్నారు. ఫ్లోరైడ్ పీడిత జిల్లాను ధాన్యాగారం గా మార్చిన ఘనత కేసీఆర్ దేనని కొనియాడారు. ప్రజలకు మొహం చూపే ధైర్యం మీకే లేదని, నాగార్జు నసాగర్ డ్యాం మీదకు వెళ్లే ధైర్యం ఉందా, టెయిల్ పాండ్ నుంచి నీరు పోతుంటే ఇద్దరు మంత్రులకు సోయి లేదని దుయ్యబట్టారు. దీనిపై మాట దాటవేసిన ఇరిగేషన్ మంత్రికి, సెక్రెటరీ కేంద్రానికి లేఖరా సింది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అన్నివర్గాల ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.

రుద్రాక్ష లింగమ్మ మృతి బాధాకరం

- జోహార్లు అర్పించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ టౌన్

సీపీఐ(ఎం) సీనియర్ సభ్యురాలు రుద్రాక్ష లింగమ్మ మరణం విచారకరమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని మూడో వార్డు ఎస్టీ కాలనీలో అనారోగ్యంతో మరణించిన రుద్రాక్ష లింగమ్మ భౌతికకాయాన్ని ఆయన సందర్శించి ఎర్రజెండాను కప్పి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో లింగమ్మ భర్త రుద్రాక్షి ఎర్రయ్య సర్పంచిగా గ్రామానికి అనేక సేవలందించి రాజకీయ కక్షలతో హత్యకు గురై మరణించినప్పటికీ లింగమ్మ వారి కుటుంబ సభ్యులు నేటికి పార్టీ సభ్యులుగా గ్రామంలో పేదలకు సేవలందించారని కొనియాడారు. అమరుల ఆశయ సాధన కోసం సామాజిక వివక్ష,దోపిడీ లేని సమసమాజ స్థాపన కోసం నేటి పాలకులు అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు విధానాలపై



పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున, కార్యదర్శి ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, ఎస్టీ కాలనీ శాఖ కార్యదర్శి రుద్రాక్ష రామచంద్రు, శాఖ సభ్యులు నకిరేకంటి జానయ్య, కుమారుడు రుద్రాక్షి శ్రీనివాస్, జ్యోతిబస్ , రుద్రాక్ష వెంకటయ్య , యాదయ్య,సుల్తాన్ ఎల్లయ్య, కిరణ్, అంజయ్య,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వేసవి సెలవులను వృథా చేయొద్దు

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థులు వేసవి సెలవులను వృథా చేయకుండా పై తరగతులలో పట్టు సాధించేలా దృష్టి సారించాలని పట్టణ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ విజయ కుమారి కోరారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మిర్యాలగూడ నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల చివరి పని దినమైన మంగళవారం విద్యార్థులకు ఆన్లైన్ ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. వచ్చే విద్యా సంవత్సరానికి మీ చుట్టుపక్కల ఉన్నటువంటి విద్యార్థినులను మన పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయలక్ష్మి, చంద్రకళ, అస్మతార,సువర్ణ, గోపారపు రాజు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగులు నిబద్ధతతో పని చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రతి ఉద్యోగి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నైపుణ్యతను మెరుగుపరుచుకుంటూ నిబద్ధతతో పని చేయాలని క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ షేక్ నసీరుద్దీన్ కోరారు. మంగళవారం ఈఎమ్ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ అత్యవసర అంబులెన్స్ 108 సేవలు అందిస్తున్న ఉద్యోగులకు శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా సర్టిఫికెట్లు అందజేశారు. వాతావరణంలోని మార్పులకు అనుగుణంగా ఎండాకాలంలో వచ్చే వడదెబ్బ బాధితులకు చేయవలసిన చికిత్స పై ప్రత్యేక తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్యవసర పరిస్థితుల్లో ఇంకా మెరుగైన సేవలను ఎలా అందించాలో మరియు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన సేవలను ఎలా అందిచాలో ఈ శిక్షణా కార్యక్రమంలో నేర్పించారు. పైలట్ (డ్రైవర్) లకు అంబులెన్స్ లను నడపడంలో మెళుకువలు నేర్పించారు. ఈ శిక్షణా తరగతులలో ఈ ఎం ఎల్ సి ట్రైనర్ గజెందర్, ప్రమోద్, జిల్లా మేనేజర్ అబ్దుల్ రహీం, సూర్యాపేట జిల్లా మేనేజర్ సోమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంజీయూ డిగ్రీ ఎగ్జామ్ ఫీ చెల్లింపు గడువు 27 వరకు పొడిగింపు

నవతెలంగాణ- నార్కట్ పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని సి బి సి ఎస్ విద్యార్థులు ఒకటి నుండి 6 సెమిస్టర్ల పరీక్షల ఫీజులు చెల్లింపు గడువు 27 వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించవచ్చు అని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా ఉపేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా యూజీ 2,4,6 సెమిస్టర్ల రెగ్యులర్ మరియు బ్యాక్లాగ్ విద్యార్థులు, 1,3,5 బ్యాక్ లాగ్ విద్యార్థులు సైతం ఈనెల 27 వరకు తమ ఫీజులు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించవచ్చునని, 100 రూపాయల అపరాధ రుసుముతో 29 ఏప్రిల్ వరకు చెల్లించవచ్చునని తెలిపారు.

కార్మిక వ్యతిరేకి , మతోన్మాద బీజేపీని ఓడించాలి

- వామపక్ష -లౌకిక శక్తులకు ఓట్లు వేసి గెలిపించాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-దేవరకొండ

నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 10 ఏండ్లు దేశాన్ని పాలిస్తూ రాజ్యాంగానికి మూల స్తంభాలైన లౌకిక, ప్రజాస్వామ్య, ఆర్థిక సర్వ బహుమత్వాన్ని కూని చేస్తూ ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు అమ్ముతూ, సామాజిక న్యాయాన్ని కూల్చుతూ కొందరి ప్రయోజనాలను కాపాడటానికి 3వసారి అధికారంలోకి రావాలని మోడీ కంటున్నా కలలను ఓడించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో దేవరకొండ నియోజకవర్గం సీఐటీయూ అనుబంధ కార్మిక యూనియన్ల విస్తృత సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్మిక వర్గంపై బీజేపీ పదేండ్లుగా యుద్ధం చేస్తూ కార్మిక ఉద్యోగుల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నదని విమర్శించారు. దేశంలో కనీస వేతనం రూ. 26 వేలు చెల్లిస్తే తప్ప సగటున కార్మికులు బతకలేని పరిస్థితులు నెలకొన్నాయని, ఎన్నిసార్లు కేంద్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్న అనేక ఉద్యమాల ద్వారా ఒత్తిడి తెచ్చినా పట్టించుకోలేదన్నారు. ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ రోజుకు రూ. 178 ఇస్తానని బీజేపీ చట్టం చేయడం దారుణమన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్ లుగా తెచ్చిందన్నారు. దీనివల్ల కార్మికుల యూనియన్లు పెట్టుకునే హక్కు కోల్పోతారని తెలిపారు. సమ్మె హక్కు, ఎనిమిది గంటల పని దిన విధానాన్ని 12 గంటలకు పెంచిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, జిల్లా కమిటీ సభ్యులు నాగటి నాగరాజు ,ఎస్.కె బషీర్ ,బిజిలి లింగయ్య, జవహర్లాల్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాప్ లపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-నిడమనూరు

మండలం లో అన్ని గ్రామాలలో మద్యం ఏరులై పారుతుందని ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ వీధికి రెండు బెల్ట్ షాపులు వెలసి కోడ్ ను తుంగలో తొక్కి ఇదే అదునుగా మద్యం షాప్ లు బెల్ట్ దుఖానాలు విచ్చలవిడిగా అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు పేర్కొన్నారు .మంగళవారం మండల కేంద్రం లో వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కోడు నిబంధనలు ఉన్నప్పటికీ గ్రామాలలో అక్రమంగా అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న సంబంధిత ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామాలలో మంచినీటికైనా కొరత ఉన్నదేమో గాని, బెల్ట్ షాపుల ద్వారా మద్యం కొరత లేకుండా ఉందని వారన్నారు.విచలవిడిగా బెల్ట్ షాపులు అధిక ధరలకు మద్య అమ్ముతున్న ఎక్సైజ్ అధికారులు మామూళ్ళ మత్తులో ఉన్నారని విచ్చలవిడి మద్య అమ్మకాలను అరికట్టి ప్రజా ఆరోగ్యాలు కాపాడాలని వారు కోరారు. వారి వెంట నాయకులు వింజమూరి పుల్లయ్య తదితరులు ఉన్నారు.

ఐదవ రోజు.. 9 సెట్ల నామినేషన్లు


నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

లోకసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 5 వ రోజైన మంగళవారం నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గానికి మొత్తం 8 మంది అభ్యర్థులు 9 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. వీరిలో ఇద్దరు రాజకీయ పార్టీ అభ్యర్డులు కాగా, మిగిలిన ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు.బీఆర్ఎస్ పార్టీ తరఫున కంచర్ల కృష్ణారెడ్డి 2 సెట్లు నామినేషన్ దాఖలు చేయగా,ఎస్ జె పి(సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా) తరఫున సుంకర లింగయ్య ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా అఖిల్ సంపంగి 1 సెట్, రేళ్ళ పెద్ద నరసింహారావు 1 సెట్, సుంకరి రమేష్ 1 సెట్, అబ్దుల్ మాలిక్ 1 సెట్, కిన్నెర యాదయ్య 1 సెట్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు 1 సెట్ నామినేషన్లు దాఖలు చేశారు.స్వతంత్ర అభ్యర్థుల్లో కిన్నెర యాదయ్య ఈ నెల 19న ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసి, తిరిగి ఈరోజు మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు.నల్గొండ లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన నామినేషన్లను స్వీకరించారు.

ఎన్నికల ప్రవర్తన నియమాలను ఉల్లంఘిస్తే చర్యలు

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



పార్లమెంట్ ఎన్నికల సమయంలో అభ్యర్థుల, వారి స్టార్ కంపైనర్ మ ఎవరైనా నామినేషన్ల సమయంలో సభలు, ర్యాలీలు నిర్వహించెటప్పుడు పోలీసు వారి ముందస్తు అనుమతి పొందాలని ఎన్నికల ప్రవర్తన నియమాలను ఉల్లంఘిస్తే తగిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ చందనా దీప్తి మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాజకీయ పార్టీ నేతల బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించే సమయంలో ఇతర పార్టీ నేతలు చెడగొట్టే ఉద్దేశంతో అక్కడ తమ అనుచరులతో అల్లరి చేయటం, గొడవలు సృష్టించటం, అభ్యంతరకరంగా ప్రవర్తించటం చేయరాదని పేర్కొన్నారు. నామినేషన్ సమయంలో రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఎవరైనా ప్రజలను ఆకర్షించడానికి కార్యక్రమాలు చేపట్టడం ప్రజలను ప్రేరేపించడం చేయరాదని పేర్కొన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థి వ్యక్తి గత ప్రతిష్ఠకు భంగం కలిగించే రీతిలో ఎవరైన అభ్యర్థి తన నామినేషన్ ఉపసంహరించుకునే విధంగా అపవాదులు వేయడం,ప్రకటనలు ఇవ్వడం లాంటివి చేయకూడదని , ఉల్లంఘలను అతిక్రమిస్తే ఐపీసీ సెక్షన్స్ 188,505(2),171జి, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్స్ 123,127 ,తర చట్టాల ఉల్లంఘన కింద కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

ఎంజీయూకు 28వతేదీ నుంచి జూన్ 2 వరకు వేసవి సెలవులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని పీజీ ఇంజనీరింగ్ కళాశాలలకు ఈ నెల 28 నుండి జూన్ రెండు వరకు వేసవి సెలవులు ప్రకటిస్తూ రిజిస్టర్ ఆచార్య ఆల్వాల రవి మంగళవారం సర్క్యులర్ జారీ చేశారు. పరీక్షల విభాగం , ఇతర అడ్మినిస్ట్రేటివ్ విభాగాలు యథాతథంగా పనిచేయనున్నట్లు తెలిపారు.

నల్లాలకు పెట్టిన మోటార్లుస్వాధీనం

• మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో ఇంటి నల్లా కనెక్షన్‌లకు నేరుగా మోటార్లు పెట్టి నీటిని వాడుకుంటున్న గృహాలపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి 16 మోటార్లను స్వాధీనం చేసుకున్నామని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ తెలిపారు.కమిషనర్ ఆదేశాల మేరకు ఏఈ వరుణ్ ,మున్సిపల్ నీటి సరఫరా ఎలక్ట్రికల్ సిబ్బందితో కలిసి మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో తనిఖీలు నిర్వహించారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ పట్టణ గృహాయజమానులు తమ ఇళ్లలో నల్లాకనెక్షన్‌కు మోటార్లు నేరుగా పెట్టు కోవద్దన్నారు. పెట్టినచో ఇంటి నల్లాకనెక్షన్‌ను శాశ్వతంగా తొలిగిం చడంతో పాటు క్రిమినల్ కేసునమోదుతో పాటు రూ.10000 జరిమానా విధిస్తామని హెచ్చరించారు.



'ఉపాధికూలీల వేతనాలలో జాప్యం'

నవతెలంగాణ-చిలుకూరు



ఉపాధికూలీల వేతనాలు చెల్లింపు విషయంలో కేంద్రప్రభుత్వం జాప్యం చేస్తుందని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెమిడ్యాల రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను 200 రోజుల నిర్వహిం చాలని, రోజువారి వేతనం రూ.600 చెల్లించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి ఉపాధికూలీలకు రూ.12వేల భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు.మండుటెండర్లో పనిచేస్తున్న కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, 57 ఏండ్లు నిండిన కూలీలకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు.వీలైనంత త్వరగా ప్రధాని మోడీని ఇంటికి పంపించాలని కోరారు.ఈ సమావేశంలో మేట్లు చిలువేరు ఆంజనేయులు,మల్లెపంగు ఉపేందర్, కాశయ్య, ఉపాధికూలీలు పాల్గొన్నారు.

అవినీతి కాంగ్రెస్,మతోన్మాద బీజేపీని ఓడించాలి

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లులక్ష్మీ

నవతెలంగాణ-మద్దిరాల

అవినీతి కాంగ్రెస్, మతోన్మాద బీజేపీని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ, సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు.మంగళవారం మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని జీ.కొత్తపల్లి, గోరంట్ల గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు.మతోన్మాద బీజేపీని,అవకాశవాద కాంగ్రెస్‌లను ఓడించాలని కోరారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన పదేండ్ల నుండి అభివృద్ధి చేయకుండా ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేట్‌పరం చేసిందని విమర్శించారు.సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు, కోటగోపి ,మేదరమెట్ల వెంకటేశ్వరరావు,మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు పులుసుసత్యం, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కల్లేపల్లిభాస్కర్,మండల నాయకులు పోల సైదులు, దీకొండ ఉపేందర్,పాల్వాయి కవిత తదితరులు పాల్గొన్నారు.



మద్దిరాలలో...



తిరుమలగిరిలో..

పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ,కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను చిత్తుగా ఓడించాలి

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్

తిరుమలగిరి : పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని, అవకాశవాద కాంగ్రెస్‌ను, అవినీతి బీఆర్ఎస్‌లను చిత్తుచిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) భవనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు.మంగళవారం తిరుమలగిరి మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.తాను 35 ఏండ్లుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్నానని తెలిపారు.తాగు, సాగు నీరందించాలని, మూసీ నదిని ప్రక్షాళన చేయాలని అనేక ఉద్యమాలు, పాదయాత్రలు నిర్వహించానని తెలిపారు.నీతి,నిజాయతీతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రజా పోరాటాలే తన దినచర్యగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని తెలిపారు.భువనగిరి గడ్డ కమ్యూనిస్టుల అడ్డా అని కమ్యూనిస్టులు నడయాడిన ఈ గడ్డలో వారి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ప్రజా నాయకునిగా ప్రజలమన్ననలతో ముందుకుసాగుతున్నట్టు తెలిపారు.పార్టీ పోరాటాల ఫలితంగా పేదలకు భూములు, ఇళ్ల స్థలాలు సాధించి పెట్టారన్నారు.మోడీ ప్రభుత్వం దేశంలో దేశ సంపదను ఉన్నతవర్గాలకు దోచి పెడుతూ అంబానీ, ఆధానిలకు ప్రభుత్వ రంగ సంస్థల్ని అమ్ముతున్నారని విమర్శించారు.మతం పేర, దేవుళ్ళ పేర విభజిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు.దుర్మార్గమైన పాలనకు గోరి కట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ప్రజలు మేలుకోకపోతే భారత రాజ్యాంగాన్ని మార్చి ఆ స్థానంలో మనువాదాన్ని తీసుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతాంగం గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడతా ఉంటే నల్లచట్టాలు తేవాలని చాలా ప్రయత్నాలు చేశాడన్నారు.దానికి రైతాంగం వేలాదిమంది దేశ నడిబొడ్డులో 13 నెలల పాటు సుదీర్ఘ పోరాటం తర్వాత దిగొచ్చి నల్లచట్టాల్ని వెనక్కు తీసుకున్నాడని గుర్తు చేశారు.నేడు ప్రజలు వాటిని అనుభవిస్తున్నారన్నారు. ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అహర్నిశలు పనిచేస్తున్న తనకు ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లిసైదులు, మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండలకమిటీ సభ్యులు వనం సోమయ్య, మిట్టపల్లి లక్ష్మీ పాల్గొన్నారు.

'కుందూరు రఘువీర్‌రెడ్డి గెలువు ఖాయం'

నవతెలంగాణ-చివ్వెంల



కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపుతో పాటు అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని ,నల్లగొండ జిల్లా కాంగ్రెస్‌కు అడ్డా అని ఆ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్‌లో క్రమశిక్షణతో కష్టపడి పని చేసిన ప్రతిఒక్కరికి న్యాయం జరుగుతుందని తెలిపారు.రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పార్టీ కోసం, కార్యకర్తల కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు.వారి సారథ్యంలో సూర్యాపేట నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి అత్యధిక మెజార్టీ కోసం ప్రతి కార్యకర్తా కంకణబద్ధులై పని చేయాలని సూచించారు.సూర్యాపేట నియోజకవర్గంలో రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సత్తా చూపించాలన్నారు..కాంగ్రెస్ నల్గొండ ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపుతో పాటు యువ నాయకుడు రాహుల్‌గాంధీ ఇండియా కూటమి తరపున కచ్చితంగా ప్రధానమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తంచేశారు.

ఓటుఅవశ్యకతపై జిల్లాస్థాయి డ్రాయింగ్,పెయింటింగ్ పోటీలు

• కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట



ఓటు అవశ్యకతపై డ్రాయింగ్ , పెయింటింగ్ ద్వారా యువతకు చైతన్యం కల్పించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికలలో మద్యం, డబ్బు దుర్వినియోగం లేదా ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై నిర్వహించిన డ్రాయింగ్ పోటీలో ఆయన మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నందు ఓటరు టర్న్ అవుట్ 100శాతంఉండాలని పేర్కొన్నారు.ప్రలోభాలకు లోనవ్వకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. తాము చైతన్యంగా ఉంటూ తల్లిదండ్రులను ఇతరులను ప్రభావితం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా నిర్వహించిన మూడు కేటగిరీల పోటీలో 108 మంది విద్యార్థులు పాల్గొన్నారు.తొమ్మిదో తరగతి, పదవ తరగతి ఒకటవ కేటగిరిగా, ఇంటర్ డిగ్రీ రెండవ కేటగిరి గా అలాగే ఇతరులు మూడవ కేటగిరి గా విభజించారు. మూడు కేటగిరిలో ఒక్కో కేటగిరిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ కన్సోలేషన్ బహుమతికి ఎంపికైన వారికి రూ.2000, రూ.1000, రూ.500, రూ.300 చొప్పున బహుమతులు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.విజేతల ఎంపిక ప్రక్రియ పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఫోన్ ద్వారా విషయం తెలియజేసి చేసి ఎప్పుడు హాజరవ్వాలని, ఎక్కడ హాజరవ్వాలనే విషయాలు తెలియపరుస్తామన్నారు.న్యాయ నిర్ణేతలుగా శిరంశెట్టి ఆనంద్, పల్లె మణిబాబు, రాజు, ఎల్లయ్య, జయకృష్ణ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, నోడల్ అధికారి అశోక్, డీఐఈఓ కృష్ణయ్య కార్యక్రమం ఇన్‌చార్జి క్వాలిటీ కోఆర్డినేటర్ జనార్దన్, బాలభవన్ పర్యవేక్షకులు రాధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పెద్దమ్మ తల్లి జాతరను విజయవంతం చేయాలి'

నవతెలంగాణ-చిలుకూరు

ప్రతిఏడాది జరిగే పెద్దమ్మతల్లి జాతరను విజయవంతం చేయాలని కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు బానోత్‌కృష్ణ అన్నారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.మండలంలోని శీత్లతండాలో జరిగే పెద్దమ్మ తల్లి జాతరను అన్ని పార్టీలకతీతంగా,కులాలకతీతంగా భారీఎత్తున జరిగే జాతరలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.జాతరలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నందున కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం

నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో నేడు కోదండ రామ చంద్రస్వామి,శ్రీ రామ లింగేశ్వరస్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించ నున్నారు.గుండ్లపల్లి పాత గ్రామం పులిచింతల ప్రాజెక్టు ముంపునకు కింద గురైన సందర్భంలో ఆనాడు గ్రామంలో ఉన్న దేవాలయాలు గ్రామంతో పాటు పూర్తిగా ముంపునకు గురయ్యాయి. పునరావాస కేంద్రంలో నిర్మించిన ప్రాంతంలో నిర్మించిన ఆల యాలను ఘనంగా ప్రారంభించనున్నట్టు గ్రామస్తులు తెలిపారు.ఉత్సవాలకు వేలాదిగా భక్తుల తరలివస్తున్నందున డిపో నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసేందుకు డిపో మేనేజర్ అంగీకరించారని ఎంపీటీసీ గుండా వెంకటరమణ బ్రహ్మారెడ్డి తెలిపారు.విగ్రహాల ప్రతిష్ఠ అనంతరం ప్రత్యేక పూజలు,మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు.

బెల్టుషాపులను ఎత్తివేసి నాటుసారాను కట్టడి చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

బెల్ట్ షాపులను రద్దుచేసి నాటసారాను కట్టడి చేయాలని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం కలెక్టరేట్‌లో బెల్టుదుకాణాలను బంద్ చేయాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు ఆ సంఘం తరపున వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు జయమ్మ, కోశాధికారి సూరం రేణుక పాల్గొన్నారు.

ఘనంగా వరవర రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-కోదాదరూరల్

మండలపరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు దేవాలయ అధ్యక్షులు ఇర్ల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.మంగళవారం దేవాలయంలో మంగళ స్నానం కార్యక్రమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు మాట్లాడుతూ ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని తెలిపారు.గ్రామంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళా కబడ్డీ పోటీలు, పురుషుల కబడ్డీ పోటీలు, ముగ్గుల పోటీలు, బాలనాగమ్మ పౌరాణిక నాటకం, ట్రాక్టర్ ట్రక్ రివర్స్ పోటీలు, నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నేడు అన్నదాన కార్యక్రమం భారీఎత్తున కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పొట్టా శ్రీ విజయ కిరణ్, ఎంపీటీసీ సింగారెడ్డి హిమబిందు సుమన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఈర్ల అన్నపూర్ణ సీతారాంరెడ్డి,దేవాలయ కమిటీ సభ్యులు కంపసాటి నాగేశ్వరరావు, సాయిని సీతయ్య, కుక్కడపు గురవయ్య, లింగంపల్లి భిక్షం, బిల్గారు సైదులు, ఉల్లి నాగలక్ష్మి, వీరబాబు, ఈఓ చలపతి, చిన్న కోటయ్య పాల్గొన్నారు.

'మేడేను జయప్రదం చేయండి'

నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు కోరారు. మంగళవారం నేరేడుచర్లలో నిర్వహించిన ఆ పార్టీ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించేందుకు కార్మిక, కర్షక వర్గం ప్రతినబూనాలని కోరారు. ప్రాణాలకు తెగించి పోరాడి తెచ్చుకున్న 8 గంటల పని విధానాన్ని రూపుమాపాలని చూస్తూ, కార్మిక చట్టాలను తూట్లు పొడుస్తూ నాలుగు లేబర్‌కోడ్‌లుగా తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాల రాయాలని చూస్తుందన్నారు.ప్రభుత్వరంగసంస్థలన్నిటినీ కార్పోరేట్‌శక్తులకు అధాని,అంబానిలకు అమ్మి కార్మికుల జీవితాలతో ఆడుకుంటూ, కమ్యూనిస్టులు పోరాడి తీసుకొచ్చిన ఉపాధిహామీ చట్టాన్ని రద్దు చేయాలని చూస్తుందన్నారు.నీలా రామ్మూర్తి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, పట్టణ కమిటీ సభ్యులు కుంకు తిరుపతయ్య, ఆనెగంటి మీనయ్య, కొండపల్లి వరలక్ష్మి, మొగిలిచర్ల రుద్రమ్మ, వాసాసంపత్, సట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి

• కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-తుంగతుర్తి

లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల అధికారులు,ఎన్నికల నిర్వహణ బాధ్యతలను పకడ్బందీగా,సమస్యలు తలెత్తకుండా నిర్వహిం చాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. మంగళ వారం మండలకేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో లోక్‌సభ ఎన్నికల్లో నిర్వహణలో భాగంగా సెక్టోరియల్ అధికారులకు,ఎన్నికల సిబ్బందికి, పోలీస్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఎస్పీ రాహుల్‌హెగ్డేతో కలిసి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో అధికారులు పోలీసులు సమన్వయంతో



పనిచేయాలన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను పునరావృతం కాకుండా ఎన్నికలు నిర్వహించా లన్నారు.మోడల్ కండక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో దానికి అనుగుణంగా ప్రతిఒక్కరూ పని చేయాలన్నారు.ఎవరైనా అధికారులు రాజకీయ నాయకులతో చనువుగా ఉన్నట్టయితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.పోలింగ్ కేంద్రాల్లో ముందస్తుగా మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేయాలన్నారు.పోలింగ్‌కేంద్రాల్లో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే అధికారులను సంప్రదిం చాలన్నారు. వృద్ధులకు, వికలాంగులకు హోంఓటింగ్ యొక్క ప్రాముఖ్యతపై ముందుగానే గుర్తించి పోలీసు ఎన్నికల అధికారుల సమక్షంలో ఓటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు.పోస్టల్ బ్యాలెట్‌పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. సెక్టోరియల్ అధికారులు వారికి కేటాయించిన సెక్టార్ పరిధిలోనే ఉండాలన్నారు.సెక్టోరల్ అధికారులు పోలింగ్ జరిగే ముందు రోజున వారికి కేటాయించిన రూట్ ప్రకారం సెక్టార్ పరిధిలోనే ఉండాలన్నారు.ఎన్నికలలో సెక్టోరల్ అధికారి పాత్ర కీలకమని, అధికారులు అన్ని అంశాలలో పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.పీఓ,ఏపీఓల విధుల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.పోలింగ్‌కేంద్రాల వద్ద ర్యాంపులు, టాయిలెట్స్, ఫ్యాన్స్,మొదలగు సదుపాయాలు ఉండేటట్లుగా చూడాలన్నారు. సెక్టోరల్ అధికారులు విడుదల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల నియమాలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు.ప్రతి పోలింగ్‌కేంద్రం వద్ద ముగ్గురు విలేజ్ పోలీసు వాలంటీర్స్‌ను ఈసీఐ సింబల్‌తో జాకెట్స్ వేసుకొని ఉంటారని ఎన్నికలలో పాల్గొనే ఓటర్లకు అన్ని సౌకర్యాలను అందజేస్తారని తెలిపారు. చెక్ పోస్ట్ ల వద్ద వాహనాల నంబర్లను రిజిస్టర్‌లో రాయాలని సూచించారు. ఎస్పీ రాహుల హెగ్డే మాట్లాడుతూ పోలింగ్ రోజున విధులలో ఉన్న సిబ్బంది పోలింగ్ పూర్తయ్యేంత వరకు ఉండి వెళ్లాలన్నారు.పోలింగ్‌కు ముందు రోజున పోలీస్ సిబ్బంది వారికి కేటాయించిన రూట్‌లోనే రెస్టురూములు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈవీఎంల రీప్లేస్మెంట్ టీమ్స్ జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. క్రిటికల్ పోలింగ్‌స్టేషన్‌ను పరిశీలించి తగు చర్యలు తీసు కోవాలన్నారు.ఎస్-ఎస్‌టీ టీమ్స్ జాగ్రత్తగా ఉండాలని, అబ్జర్వర్స్ ఆకస్మికంగా పరిశీలనకు వస్తారని, ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పరిధిలో అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ బీఎస్.లత, సూర్యాపేట డీఎస్పీ రవికుమార్, తహసీల్దార్ రమణారెడ్డి, అమీన్‌సింగ్ పాల్గొన్నారు.

'ఆర్‌పీఎస్-2013 ఏరియర్స్ చెల్లించాలి'

నవతెలంగాణ-సూర్యాపేట

ఆర్టీసీ కార్మికులకు ఆర్‌పీఎస్- 2013కు సంబందించి ఇచ్చిన బాండ్ డబ్బులు రూ.281కోట్లు విడుదల చేస్తున్నామని ఫిబ్రవరి 10 న స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ వేదిక నుండి ప్రకటించినప్పటికి 3 నెలలు గడచినా కార్మికులకు బాండ్ డబ్బులు చెల్లించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ పేర్కొన్నారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక డిపోలో డిమాండ్స్‌డేను పాటించి డిమాండ్స్ బ్యాడ్జెస్ ధరించిన కార్మికులు విధులకు హాజరయ్యారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ 2013కు సంబంధించిన బాండ్ డబ్బులు వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు.ఆర్‌పీఎస్-2017కు సంబంధించిన ఏరియర్స్ లెక్కలు చేసి కార్మికులకు ఒక కాపీ ఇవ్వాలని కోరారు.అదే కాపీని పీకేస్‌లో ఫైల్ చేయాలని చెప్పారు.2017 ఏరియర్స్‌ను కార్మికులు రిటైర్మెంట్ సమయంలో కాకుండా వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. 2013 కు సంబంధించిన బాండ్ డబ్బులు కోసం ప్రభుత్వం రూ.281 కోట్లు విడుదల చేశామని చెప్పి 3 నెలలు గడుస్తున్నదని తెలిపారు. అనేక విజ్ఞప్తుల అనంతరం ఏప్రిల్ -2 న కేవలం డ్రైవర్స్‌కు చెల్లించారని, మిగిలిన కేటగిరిలకు



సంబంధించిన 28 వేల మందికి ఎందుకు చెల్లించలేదో ఇప్పటివరకు యాజమాన్యం ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. ఆర్టీసీ ఫైనాన్సియల్ అడ్వయిజర్ పేరుతో ఆర్టీసీ ఏవో లకు ఒక మెసేజ్ వచ్చిందని ఏప్రిల్ 2 న డ్రైవర్స్‌కు చెల్లించాలని, మిగతా వారికి విడతల వారీగా చెల్లించాలని అందులో ఉందన్నారు. చెల్లింపు మొదలైతే మిగతా వారికి కూడా వస్తాయని కార్మికులు భావించారని కానీ డ్రైవర్స్‌కు చెల్లించి 20 రోజులు పైగా గడచినా మిగిలిన వారికి చెల్లించక పోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు.నూతన ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత (మార్చి - ఏప్రిల్ 15 మధ్య) రూ.1125 కోట్లు మహాలక్ష్మి పథకం కోసం ఇచ్చామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రకటించారని 2013 ఏరియర్స్ కోసం రూ.281 కోట్లు, మొత్తం రూ.1406 కోట్లు ప్రభుత్వం నుండి ఇచిన్నట్లు భావించాలి కానీ మరి ఇన్ని డబ్బులు వచ్చినా కార్మికులకు 2013 ఏరియర్స్ ఎందుకు చెల్లించడం లేదన్నారు. ప్రభుత్వం చెపుతున్నది అబద్ధమా? లేక మరేదైనా కారణం ఉందా అనేది ఇంతవరకు ప్రభుత్వం కానీ యాజమాన్యంకానీ బహిరంగ పర్చడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి ఉప్పులక్ష్మయ్య, ప్రచార కార్యదర్శి పరుశరాములు, నాగరాజు, టీబీ.రావు, కేవీ.రావు, రవి, సతీష్, చైతన్య, వేణు, శంకర్,రమేశ్ పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో గురు స్వామి కన్నెబోయిన సోమయ్య ఆధ్వర్యంలో 50 మంది హనుమాన్ మాలలు ధరించిన స్వాములు భారీ ర్యాలీతో శ్రీ ఆంజనేయ భక్తి పాటలతో నృత్యాలతో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి కన్నబోయిన సోమయ్య, దయాకర్, ఉపేందర్, సంపత్, యాకన్న, ప్రవీణ్, సైదులు, సతీష్, ఉదయ్,ప్రశాంతి, వెంకన్న స్వామి, ఉప్పలయ్యసంతోష్ స్వాములు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆటోలకు,ట్రాక్టర్లకు టేప్‌రికార్డులు, సౌండ్‌బాక్స్‌లు సీజ్

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల మండలంలోని దాసారం, ముకుందాపురం, కల్లూరు, పెంచికల్‌దిన్న గ్రామాల నుంచి వచ్చే ట్రాక్టర్లు ఆటోలు టేప్ రికార్డు పెట్టి పెద్దపెద్ద సౌండ్స్ పెట్టుకొని అతివేగంగా నడుపుతున్న ట్రాక్టర్, ఆటోలకు ఉన్న టేప్ రికార్డులను సౌండ్ బాక్స్‌లను నేరేడుచర్ల ఎస్సై రవీంద్రనాయక్ మంగళవారం సీజ్ చేశారు. అనంతరం డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.అనంతరం మాట్లాడుతూ టేప్ రికార్డు సౌండ్లను పెట్టుకుని వాహనం నడిపి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై కేసులు పెట్టి ఫైన్ వేస్తామన్నారు.

సమన్వయంతో పని చేయాలి

• ఎస్పీ రాహుల్ హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట

ఎన్నికల విధుల్లో నియమితులైన అన్ని స్థాయిల అధికారులతో పోలీసులు సమన్వయంతో పని చేయాలని ఎస్పీ రాహుల్‌హెగ్డే అన్నారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల నిర్వహణ, భద్రత పై పోలీసు నోడల్ అధికారులతో, ట్రైనీ ఐపీఎస్ అధికారి తో కలిసి సీఐ, ఎస్సైలతో మంగళవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయడంతో పాటు, ఎన్నికల సామగ్రికి, ఓటర్లకు భద్రత కల్పించడం ముఖ్యమని పేర్కొన్నారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ, అక్రమరవాణాను అడ్డుకోవడం, క్షేత్రస్థాయిలో నిఘా, రూట్ మొబైల్స్ మార్గాల్లో భద్రత చర్యలు, చెక్‌పోస్టులలో తనిఖీలు నిర్వహించడం లాంటివి పకడ్బందీగా అమలు చేయాలని కోరారు.అన్ని పోలింగ్‌కేంద్రాలు, రూట్ మొబైల్ మార్గాల్లో స్థితిగతులపై నిశితమైన అవగాహన కలిగి ఉండాలన్నారు.స్థానికత కలిగిన సిబ్బందిని పోలింగ్ బూత్‌ల వద్ద, స్ట్రైకింగ్ ఫోర్స్ లనందు విధులకు కేటాయించవద్దని పేర్కొన్నారు.ఎన్నికల విధులు నిర్వహిస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సాధారణ విధులు, ఫిర్యాదులపై కూడా దృష్టి సారించాలన్నారు. నిర్మానుష్య ప్రాంతాలు, శివారు ప్రాంతాల్లో నిఘాఉంచాలని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎల్లప్పుడూ పర్యటిస్తూ ఎన్నికల నియమావళి పై, ఎన్నికల భద్రత, కేసుల నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించేలా సిబ్బందిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను సందర్శించి అవసరమైన రక్షణ అంశాలను సవరించుకోవాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాల ఏర్పాటు, లైటింగ్ ఏర్పాట్లు చెక్ చేసుకోవాలన్నారు.ఇతర రాష్ట్రాల నుండి వచ్చే హోమ్‌గార్డ్స్, పోలీస్, పారామిలిటరీ కేంద్ర బలగాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.అక్రమ రవాణా, ఓటర్లను ప్రభావితం చేయడం, బహుమతులు పంచడం, తప్పుడు సమాచారం ప్రసారం చేయడం, సోషల్ మీడియా మానిటరింగ్, డబ్బుల పంపిణీ, మద్యం, డ్రగ్స్ వాటిపై పటిష్ఠ నిఘా ఉంచాలని వివరించారు. ప్రజలు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలన్నారు.అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించవద్దని కోరారు.ఎన్నికల సమయంలో తగాదాలు పెట్టుకుంటే భవిష్యత్‌లో సమస్యలు తప్పవని ప్రజలు గ్రహించాలన్నారు.ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఎన్నికల్లో అందరూ వారి ఓటు హక్కును స్వేచ్ఛగా



వినియోగించుకోవాలని కోరారు.

మొత్తం రూ.5.66కోట్లు సీజ్

ఇప్పటి వరకు రూ.4.54కోట్ల విలువ గల నగదు, ఇతరములు సీజ్ చేశామన్నారు.ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో మరో 1 కోటి 13 లక్షల విలువ సీజ్ చేశామని తెలిపారు. ఇందులో రూ.2.26 కోట్ల నగదు, రూ. 10.65కోట్ల విలువైన మద్యం, రూ.1.17కోట్ల విలువైన ఆభరణాలు, రూ.కోటి విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు, వస్త్రాలు,ఇతరత్రా సీజ్‌చేశామన్నారు.ఈ సమావేశంలో హుజూర్‌నగర్ నోడల్ అధికారి అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, సూర్యాపేట నోడల్ అధికారి డీఎస్పీ రవి, కోదాడ నోడల్ అధికారి శ్రీధర్‌రెడ్డి, ట్రైనీ ఐపీఎస్ అధికారి రాజేష్ మీనా, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ వీరరాఘవులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు రాజశేఖర్, రజితారెడ్డి, రాము, రామకృష్ణారెడ్డి, రఘువీర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ఎలక్షన్ సెల్ ఎస్సై విష్ణుమూర్తి, మండలాల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
బుధవారం | ఏప్రిల్ 24, 2024 | www.navatelangana.com

ప్రజలంతా కలిసి మెలిసి ఉండాలి: ఎమ్మెల్యే కుంభం



నవతెలంగాణ-భువనగిరిటౌన్

ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణ కేంద్రంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలో పలువురు మజ్జిగ, మంచినీరు, అన్నవితరణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుంభం కీర్తి రెడ్డి అసెంబ్లీ కోఆర్డినేటర్ శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్, ఎంపీపీ నరాల నిర్మల, ఈరపాక నరసింహ, పిట్టల బాలరాజు, బెండ శ్రీకాంత్, పడిగెల ప్రదీప్ పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి

ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేఎన్ ఆశలత



నవతెలంగాణ-భువనగిరిటౌన్

మతోన్మాద బీజేపీని ఓడించి సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేఎన్ ఆశలత అన్నారు. భువనగిరి పట్టణ కేంద్రంలోని తారకరామ్ నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. నిరంతరం ప్రజల తరపున హక్కుల కోసం పోరాడుతున్న జహంగీర్‌ను గెలిపించాలన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ బీజేపీ ప్రజల మధ్య చిచ్చు పెడుతూ ఓట్లను రాబట్టాలని ప్రయత్నాలు చేస్తుందని వారన్నారు. నిత్యం ప్రజా సమస్యల పైన పనిచేసే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బందెల ఎల్లయ్య, వనం రాజు, వల్దాస్ అంజయ్య, బోడ భాగ్య, చింతల శివ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ ఇంటిక్ వెల్‌ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని మట్టపల్లి కృష్ణానది వద్ద ఉన్న మిషన్‌భగీరథ ఇంటెక్‌వెల్‌ను అడిషనల్ కలెక్టర్ ప్రియాంక మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నదిలో నీటిని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నీరు తగ్గే అవకాశం ఉందని, ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట జెడ్పీ సీఈఓ అప్పారావు, మిషన్ భగీరథ ఈఈ కర్నాకర్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల బాలికలకు గురుకులాల్లో సీట్లు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండల పరిధిలోని ధర్మోజీగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నాల్గవ తరగతి విద్యార్థినులు గునుగంటి చందు సహస్ర, బత్తుల అశ్విని, ఊదరి అక్షయలకు ఐదవ తరగతి గురుకుల పరీక్షలో సీట్లు సాధించారు. భర్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు జాలిగామా నాగరాజు ఫౌండేషన్ సభ్యులు టంగుటూరి కిరణ్, యముడాల సాయి క్రిష్ణ మంగళవారం సత్కరించారు. ప్రధానో ఉపాధ్యాయురాలు విజయ కుమారి ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు సామిడి భుచ్చిరెడ్డి, బాల్‌రెడ్డి, బోనకుర్తి శ్రీనివాస్, గునిగంటి శంకర్, చెన్నోజు రాఘవేంద్ర, ఊదరి సోమయ్య, యాదయ్య, చెరుకు శ్రీరామ్, సామిడి నరేందర్ రెడ్డి, చెరుకు శ్రీశైలం, దాసరి శివ కుమార్, గుడ్డేటి దినేష్, ఊదరి జశ్వంత్ పాల్గొన్నారు.

రేపు ఆలేరులో జహంగీర్ పర్యటన

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

రేపు (25న) ఆలేరు నియోజకవర్గంలో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు పిలుపు నిచ్చారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లిలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు.



నిరంతరము ప్రజలకు అందుబాటులో ఉంటున్న జహంగీర్ ను అత్యధికంగా ఓట్లు వేసి పార్లమెంట్లోకి పంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, నాయకులు బబ్బురి శ్రీనివాస్ వడ్లకొండ బిక్షపతి పాల్గొన్నారు.

ఎర్రజెండాతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ఎర్రజెండాతోనే కార్మికుల సమస్యలు పరిష్కారమౌతాయని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) ప్రచార కార్యక్రమం సందర్భంగా మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు వేతనాలను పెంచుతూ జీవో ఇచ్చినప్పటికీ నేటి వరకు పెరిగిన ఏరియర్స్ ను ఇంతవరకు మున్సిపల్ కార్మికులకు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న



ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలన్నారు. కార్మికుల హక్కుల కోసం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ఎర్రజెండాను భువనగిరి పార్లమెంటులో ఎంపీ గా పోటీ చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ నిరంతరం కార్మికుల సమస్యల పైన అధ్యయనం చేస్తూ అనేక పోరాటాలు నిర్వహించి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిన వ్యక్తి ఎండి జహంగీర్ అని అన్నారు. అతనికి ఓట్లు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, రైతు సంఘం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, కార్మికులు జంగయ్య, ముత్తమ్మ, శారద పాల్గొన్నారు.

'చామల గెలుపు కోసం పనిచేయాలి'

నవతెలంగాణ-చౌటుప్పల్



భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు పనిచేయాలని భువనగిరి పార్లమెంట్ మునుగోడు నియోజకవర్గం కోఆర్డినేటర్ బొజ్జ సంధ్యరెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంపు ఆఫీసులో మండల, మున్సిపల్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పనిచేయడం తనకెంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, కాంగ్రెస్‌పార్టీ బ్లాక్, మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, నాయకులు పబ్బు రాజుగౌడ్, చెన్నగోని అంజయ్యగౌడ్, అంతటి బాలరాజు, కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, సందగల్ల సతీశ్‌గౌడ్, పందుల రాజేశ్, తిరుపతి రవీందర్, బోయ రామచంద్రం, మొగుదాల రమేశ్‌గౌడ్, కామిశెట్టి భాస్కర్, చామకూర రాజయ్య పాల్గొన్నారు.

వేణుగోపాల్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని తీసుకెళ్లి చికిత్స చేయించిన వేణుగోపాల్‌రెడ్డిని మంగళవారం ట్రస్మాఆధ్వర్యంలో సన్మానించారు. పట్టణ పరిధిలో భువనగిరి రోడ్డు వద్ద బైక్ పై చీరాల కృష్ణయ్య, చీరాల జనార్దన్ హైదరాబాదు నుండి నార్కట్ పల్లి వైపు వెళుతూ వర్షానికి బైకు అదుపుతప్పి కింద పడింది. అందులో బైక్ వెనుక కూర్చున్న చీరాల జనార్దన్‌కు గాయాలై స్పృహ కోల్పోగా వెంటనే అటుగా వస్తున్న చిట్యాల గ్రీన్ గ్రో హై స్కూల్ కరస్పాండెంట్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి గమనించి గాయపడిన వ్యక్తికి వెంటనే సిపిఆర్ చేశాడు. అతనికి స్పృహ వచ్చిన తర్వాత స్వయంగా తానే తన కారులో గాయపడిన వ్యక్తిని ఎక్కించుకొని నార్కట్ పల్లి కామినేని ఆసుపత్రికి తీసుకువెళ్లిచికిత్స చేయించాడు. ఈ సందర్భంగా చిట్యాల ట్రాస్మా ఆధ్వర్యంలో వేణుగోపాల్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు మహమ్మద్ జమిరుద్దీన్ ,రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సుందర్ రాజ్ ,జిల్లా అసోసియేట్ అలెగ్జాండర్ రెడ్డి , చిట్యాల మండల ప్రెసిడెంట్ మహమ్మద్ జమిరుద్దీన్ ఆక్స్ఫర్డ్ స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్, జానకి రామ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పోరాడుతున్న అభ్యర్థిని గెలిపించండి



సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-వలిగొండరూరల్

35 ఏండ్లుగా ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయంగా పోరాడుతున్న ప్రజా నాయకుడు సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌కు ఓటు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య ప్రజలను కోరారు. మంగళవారం మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో జహంగీర్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినా.. ఉద్యోగాలు వెతుక్కోకుండా వచ్చిన ఉద్యోగాలను పక్కకు పెట్టి ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా విద్యార్థి, యువజన సమస్యలతో పాటు ప్రజా సమస్యల కోసం తన జీవితాన్ని అంకితం ఇచ్చి పనిచేస్తున్న పేదల పెన్నిధి జహంగీర్ ఎన్నికల్లో పార్లమెంట్‌కు పోటీ చేస్తున్నారని ప్రజలందరూ నిరంతరం ప్రజల కోసం పనిచేసే పేదల అభ్యర్థి జహంగీర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజల కోసం పోరాడే అభ్యర్థిని గెలిపిస్తే నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేస్తారన్నారు. ఈ ప్రచారంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి, నాయకులు మాజీ ఉపసర్పంచ్ లు ఆకుల మారయ్య,మాడుగుల వెంకటేశం, సీనియర్ నాయకులు చేగురి నర్సింహా, సీపీఐ(ఎం) సహాయ కార్యదర్శి రొండి మల్లేశం, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు వేముల జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ప్రశాంత్ కుటుంబాన్ని ఆదుకోవాలి

ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

భువనగిరి పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ అయి ప్రశాంత్ మృతికి కారణమైన వారిని ఉద్యోగాల నుండి తొలగించి ప్రభుత్వం ప్రశాంత్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. విద్యార్థి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా రూ.25 లక్షలు ఇవ్వాలని ఆ కుటుంబానికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఆదివారం పోచంపల్లి మండలం పరిధిలోని జుబ్లక్ పల్లి గ్రామంలో ప్రశాంత్ కుటుంబాన్ని ఓదార్చి మాట్లాడారు. విద్యార్థి అస్వస్థతపై హాస్టల్ వార్డెన్ మరియు ప్రిన్సిపల్ ఎందుకు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా తీవ్ర నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. హైదరాబాదులో కూడా అనేక ఆసుపత్రులు తిరిగి బాబును కాపాడుకోవడానికి ఆ కుటుంబ సభ్యులు తీవ్ర కృషి చేసినా.. అధికారులు అప్పుడు కూడా ఎందుకు సహకరించలేదని అన్నారు. బాబు చనిపోయినప్పుడు బాబు తల్లిదండ్రుల దగ్గర వైద్యం ఖర్చు నిమిత్తం 76 వేల రూపాయలు



ఉంటే వాటిని కూడా పోలీసులు దౌర్జన్యం వల్ల పోగొట్టుకున్నారని అన్నారు. మొత్తం ఈ ఘటన పైన సమగ్ర విచారణ జరపాలని దీనికి జిల్లా కలెక్టర్ పూర్తిగా బాధ్యత వహించాలని సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉన్న అధికారులందరినీ సస్పెండ్ చేయాలని, అబ్బాయి తల్లిదండ్రుల పై దురుసుగా ప్రవర్తించి నాన్న ఇబ్బందులు పెట్టిన పోలీసు ఎస్ఐపై ఇతర అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

దేశ విచ్ఛిన్నకర శక్తులను ఓడించాలి

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌కు ఓటు వేసి, దేశ విచ్ఛిన్నకర శక్తులను ఓడించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం 3, 7వ వార్డుల్లో సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ పడుతున్న మిగతా అభ్యర్థులకు ఎక్కడ ప్రజలతో సంబంధాలు లేవని, ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా ఉండి ఈ ప్రాంత అభివృద్ధికి ఏమి కృషి చేయని వారు పార్టీ మార్చి మళ్లీ ఎన్నికల్లో నిలబడ్డారని, ఇంకో పార్టీకి చెందిన వ్యక్తి వ్యాపారవేత్తగా ఉండి ప్రజలతో సంబంధాలు లేకుండా ప్రజల బాధలు తెలవకుండా ఈరోజు ఓట్లు వచ్చాయని ప్రజల మధ్యకు వచ్చారని చెప్పారు. నిరంతరం ప్రజల కోసం పోరాటాల నిర్వహించే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల జీవితాలను మారే పరిస్థితులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఘనగాని మల్లేష్, చేన్న రాజేష్, కాసుల నరేష్, భువనగిరి గణేష్ , వడ్డేమాన్ విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపిక కావడంతో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ మాట్లాడారు. రామన్నపేట ప్రాథమిక పాఠశాలలో 14 మంది విద్యార్థులు గురుకుల పరీక్ష వ్రాయగా అందులో 10మంది విద్యార్థులు గురుకులంలో సీట్లు సాధించారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పెద్దిరెడ్డి శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు జి.అడమ్మ, పి.భార్గవి పాల్గొన్నారు.

పలు పాఠశాలలను సందర్శించిన ప్రత్యేకాధికారి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలో గుండ్రంపల్లి చిన్నకాపర్తి, చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రత్యేక అధికారి హోదాలో సందర్శించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో చర్చించి ఆయా పాఠశాలలకు సంబంధించి తాగునీటి పరిస్థితి, కరెంటు కనెక్షన్ల పరిస్థితి, విద్యార్థిని విద్యార్థుల మరుగుదొడ్ల పరిస్థితి ఇతర అవసరాల గురించి చర్చించారు. ఇప్పటివరకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు చేసిన పనులను గురించి అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ రాజ్ ఏఈ తో ఫోన్‌లో మాట్లాడి పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గిరిబాబు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ అన్నారు.మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాలల ముగింపు సందర్భంగా ఆన్‌లైన్ ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. తమ పాఠశాలలోని విద్యార్థులు ప్రతి తరగతిలో అధికశాతం మార్పులు సాధించామని తెలిపారు.రానున్న రోజుల్లో తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు.వేసవిసెలవులు 49 రోజుల అనంతరం జూన్ 12 న పాఠశాల పునర్ ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విరాళం

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు మంగళవారం రూ పదివేలు విలువ గల బీరువా ర్యాకును ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి, క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి అండం వెంకటేశ్వర్లు, కోశాధికారి కోరాకాంతం నారాయణరెడ్డి ఉపాధ్యాయురాలు జి సరిత, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రేపు భువనగిరిలో కేసీఆర్ రోడ్ షో

- స్థలాన్ని పరిశీలించిన నాయకులు



నవతెలంగాణ-భువనగిరి

ఈనెల 25వ తేదీన భువనగిరి టిఆర్ఎస్ రోడ్ షో కార్న ర్ మీటింగ్లో లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొననున్నారు ఈ సందర్భంగా మంగళవారం కార్నర్ మీటింగ్స్ స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం, జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్ , కొలుపుల అమరేందర్ , పట్టణ మండల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

25 నుండి చెస్ సమ్మర్ క్యాంప్

నవతెలంగాణ- నకిరేకల్

విజయ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి మే 25 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు క్యాంపు నిర్వహకులు ఎడ్ల విజయ్ కుమార్ తెలిపారు. శాస్త్ర పాఠశాలలో ఉదయం ఒక బ్యాచ్, ఎస్వీఆర్ పాఠశాలలో సాయంత్రం రెండో బ్యాచ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఆసక్తిగలవారు 9063422232సంప్రదించాలని కోరారు.



అవకాశవాదులను ఓడించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా

నవతెలంగాణ-చౌటుప్పల్

పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశవాదులను ఓడించాలని, భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా కోరారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంతోపాటు లింగారెడ్డిగూడెంలో జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహంగీర్‌కు ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. రాజకీయాలకతీతంగా జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉష్కాగుల శ్రీను, రమేశ్, ఆకుల ధర్మయ్య, గోశిక కరుణాకర్, తొర్పునూరి మల్లేశం, నందిపాటి మనోహర్, కొమ్ము శ్రీను, నాగసులోచన, అమరావతి, మురళి, తిరుపతిరావు, రాధాకృష్ణ, బంధం శ్రీను, గుమ్మడి బిక్షం, పురుషోత్తం, నాగయ్య, భద్రయ్య, రాములు, ఊదరి నర్సింహా, ముప్పిడి కిష్టయ్య, సైదులు, లింగస్వామి పాల్గొన్నారు.

రేపటి నుండి చామల ఎన్నికల ప్రచారం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

సార్వత్రిక ఎన్నికలలో భాగంగా భువనగిరి పార్లమెంటు పరిధిలోని భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి పాల్గొనే ప్రచార కార్యక్రమాల షెడ్యూల్ మంగళవారం విడుదల చేశారు. ఈ నెల 25న గురువారం నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట, తుంగతుర్తి నియోజవర్గం మోత్కూరు, ఆలేరులో, 26న పోచంపల్లి, ఇబ్రహీంపట్నం, మర్రిగూడ. 27న బొమ్మలరామారం, జనగాం, తిరుమలగిరిలో ఎన్నికల ప్రచారం ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనాలని రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.

'సీపీఐ(ఎం) అభ్యర్థిని పార్లమెంటుకు పంపించాలి'

నవతెలంగాణ-భువనగిరి

సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించి పార్లమెంటుకు పంపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్యలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం భువనగిరి మండలం వనపర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేసి మాట్లాడారు. చిన్నతనం నుండి ఉపాధి హామీ కూలీల కోసం, రైతుల కోసం, కార్మికుల ,నిరుద్యోగ మహిళల సమస్యలపై పోరాడిన వ్యక్తి జహంగీర్ అని తెలిపారు. ప్రజలందరూ ఎండి జాంగిర్ కు ఓట్లేసి భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ను అభివృద్ధి పథంలో చేస్తారని నరసింహ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య గ్రామ నాయకులు పాండాల ఆంజనేయులు మల్లేష్, కృష్ణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలు


నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం, కొత్తపేటలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు సీహెచ్.శ్రీజ, కె.అండాలు మాట్లాడారు. చిన్నారులకు ప్రాథమిక విద్య కీలకమన్నారు. ఐదు సంవత్సరాల వరకు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలోనే ఉంచాలన్నారు. బాల్య సంరక్షణ విద్య, పౌష్టికాహారం, ప్రి స్కూల్ అసైన్‌మెంట్ గురించి పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఎస్‌కె.చోటీబీ, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీగానే రాచకొండ ఎత్తిపోతల పథకం

- 2018 లోనే ఎత్తిపోతల పథకంపై ప్రకటన.. నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే
- సర్వే కోసం మంజూరైన రూ. 1.72 కోట్ల నిధులు ఏమైనట్టు ?
- కలగానే మునుగోడు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం
- మరోమారు ఎన్నికల వాగ్దానంగా వాడుకోవాలని చూస్తున్న రాజకీయ పార్టీలు !



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఎలాంటి సాగునీటి వనరులు లేక వర్షాధారంగా పంటలు సాగు చేస్తున్న మునుగోడు నియోజకవర్గ ప్రజలకు సాగు నీరు రావాలన్నదే వారి చిరకాల స్వప్నం. డిండి ఎత్తిపోతల పథకంలో అంతర్భాగమైన చర్లగూడెం (శివన్నగూడెం) రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టులతో తీరుతాయని ఆశించిన నియోజకవర్గ ప్రజలకు ఎదురుచూపులే మిగిలాయి తప్ప ప్రాజెక్టు పని మొదలైంది లేదు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. 2018 మార్చిలో అప్పటి ప్రభుత్వం చేసిన ప్రకటన ఈ ప్రాంత ప్రజల్లో ఎంతో ఉత్సాహం నింపింది. డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నల్లగొండ జిల్లా శివన్నగూడెం(చర్లగూడెం)వద్ద 12 టీఎంసీల సామర్థ్యంతో చేపట్టనున్న రిజర్వాయర్ నుంచి 6 టీఎంసీల నీటి సామర్థ్యంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని మునుగోడు, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల ప్రజలకు సాగునీరు అందించేందుకు రాచకొండ గుట్టల్లో ఎత్తిపోగల పథకం చేపడతామన్నారు. అందుకు రాచకొండ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు సర్వే కోసం రూ.1.72 కోట్లు మంజూరు చేస్తున్నట్లు అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. ఆరు ఏండ్లు గడిచిపోయాయి తప్ప నేటికీ సర్వే పనులు పూర్తవకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు, రైతుల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరో మారు రాజకీయ పార్టీలు ఎన్నికల వాగ్దానం కింద వాడుకోనున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొదట్లో ఒకటి రెండు సార్లు ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్టు చేపట్టబోయే ప్రాంతాన్ని సందర్శించి చేతులు దులుపుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టుకు ఆరు టీఎంసీల నీటిని సేకరించనున్నామని రోజుకు 0.10 టీఎంసీల చొప్పున 60 రోజులపాటు రాచకొండకు లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేస్తూ దీని పరిధిలోని మునుగోడు, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల పరిధిలోని చెరువు కుంటలను నింపుతామన్నారు. శివన్నగూడెం రిజర్వాయర్ నుండి నాలుగు కిలోమీటర్లు దూరం ఓపెన్ కెనాల్ ద్వారా తర్వాత లిఫ్ట్ ద్వారా ఈ ప్రాజెక్టులకు నీరు వచ్చే అవకాశం ఉందన్నారు. రెండు లిఫ్టులను ఏర్పాటు చేసి 155 మీటర్ల మేర ఒక లిఫ్ట్ ఏర్పాటు చేసి అక్కడ రెండో పాయింట్ 2 టీఎంసీల సామర్థ్యంతో రాచకొండ ప్రాజెక్టు నిర్మించి నీటిని కాల్వల ద్వారా రాచకొండ ప్రాంతంలోని మరోచోట 160 మీటర్ల ఎత్తు కలిగిన రంగారెడ్డి జిల్లా బండలేమురు వద్ద మరో లిఫ్టు ఏర్పాటు చేసి రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలకు చెందిన చెరువు కుంటలను నింపేందుకు ప్రతిపాదించారు. మొదటి లిఫ్టు ద్వారా నారాయణపురం మండలంలోని పల్లగట్టుతండా వద్దగల మొల్కచెరువు, చిల్లాపురంలోని పెద్ద చెరువు, నారాయణ పురంలోని మేళ్లచెరువు, జానకమ్మ (నవాబు)చెరువు, కొత్తచెరువు, మహ్మదాబాద్‌లోని సిద్ధంగోని చెరువు చౌటుప్పల్‌లోని తంగడపల్లి చెరువు నింపేందుకు ప్రతిపాదనలు తయారు చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే పైన పేర్కొన్న చెరువులన్నీ నింపినట్లైతే ఈ ప్రాంతంలోని భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం అభివృద్ధి చెందనుంది. ఫ్లోరోసిస్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా గత ప్రభుత్వం ప్రతిపాదించిన రాచకొండ ఎత్తిపోతల పథకమును ప్రారంభించాలని కోరుతున్నారు.

సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని కోరుతూ ఆలేరు మండలంలోనీ గోలనుకొండ గ్రామంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారం మంగళవారం నిర్వహించి మాట్లాడారు. ప్రజా సమస్యలపై యాదాద్రి జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించిన సీపిఐఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ మచ్చలేని వ్యక్తి అని అతనిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు సంఘీ రాజు ,మద్యబోయిన ఉప్పలయ్య, బోడ హనుమంత్, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

రామ్‌రెడ్డిని సత్కరించిన గొంగిడి సునీత దంపతులు

నవతెలంగాణ-రాజాపేట



బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి రామ్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిలు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, రాజపేట పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జశ్వంత్, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, బూరుగు నర్సిరెడ్డి, రాజు తదితరులు ఉన్నారు.

చట్టసభల్లో వామపక్షాల వాణి వినిపించాలి



చండూరు...

- సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి
- జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం

చండూరు : చట్టసభల్లో వామపక్ష అభ్యర్థులు లేకపోతే రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడుతుందని, సీపీఐ(ఎం) ఎండి. జహంగీర్‌ను గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కోరారు. మంగళవారం చండూరు మండలంలోని శిర్ద పల్లి ,బోడంగిపర్తి, తాస్కానీ గూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జహంగీర్ గత 35 ఏళ్లుగా పార్టీలో నిస్వార్థంగా పనిచేస్తూ అనునిత్యం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నారన్నారు. సాగునీరు అందించే పాలమూరు-రంగారెడ్డి, ఎస్ ఎల్ బీసీ, ఉదయ సముద్రం, బస్వపురం, గంధ మల్ల దేవాదుల, ప్రాజెక్టులు పూర్తి చేయాలని, విద్య, వైద్యం ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై, పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఆయనకు, సీపీఐ(ఎం) కు ఉందన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, మండల సహాయ కార్యదర్శి జెర్రీపోతుల ధనుంజయ్ గౌడ్ ,ఈరటి వెంకన్న, నారపాక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చేందుకు బూర్జువా పార్టీలు ప్రజలకు డబ్బు , మద్యంతో ప్రలోభ పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పి ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుగా ప్రజా సమస్యలపై పోరాడే ఎర్రజెండా పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం మండలంలోని కొరటికల్ గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ పార్టీభువనగిరి పార్లమెంటు అభ్యర్థి జహంగీర్ నామినేషన్ ర్యాలీతోనే అభ్యర్థి గెలుపు ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నకిరేకల్ : భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలనిఆ పార్టీజిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు మంగళవారం పట్టణంలోని మూడవ వార్డు లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మహిళలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే సీపీఐ(ఎం) అభ్యర్థిని పార్లమెంటుకు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీపట్టణ కార్యదర్శి వంటపాక వెంకటేశ్వర్లు, నాయకురాలు బహు రోజు ఇందిరా, చెనగాని నాగమణి, వంటపాక కృష్ణ, గుడుగుంట్ల బుచ్చి రాములు, పున్న మార్కండేయ



నకిరేకల్...

తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసంసీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి

కట్టంగూర్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు చేసే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి ,జహంగీర్ ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు దండంపెల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని ముత్యాలమ్మ గూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతోన్మాద శక్తి అయిన బీజేపీని పార్లమెంటు ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఓటర్లను



కట్టంగూర్...

కోరారు. రానున్న పార్లమెంటులో వామపక్షాల బలాన్ని పెంచేందుకు, కేంద్రంలో ప్రత్యామ్నాయ లౌకికవాద ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు వివరించారు.ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, ముత్యాలమ్మ గూడెం మాజీ సర్పంచ్ వనం అంజయ్య, ఉడుగుండ్ల రామకృష్ణ, ముసుకు రవీందర్, చెరుకు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి

చిట్యాలటౌన్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేసే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండలం తాళ్ళవెళ్ళంల గ్రామంలో మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులను,హమాలీలను, వ్యవసాయ కార్మికులను కలిసి ఓట్లు అభ్యర్థించారు.తాగు, సాగు నీటి శాశ్వత పరిష్కారం చేయలేని రాజకీయ పార్టీలకు ఈ పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు నకిరేకంటి రాములు, గ్రామ శాఖ కార్యదర్శి పామనుగుళ్ళ దశరథ, పార్టీ, ప్రజా సంఘాల నాయకులు కొమ్మనపల్లి గోపాలు,కోగూర మారయ్య,ఏర్పుల పర్వతాలు, పామనుగుళ్ళ అంజయ్య, కొమ్మనపల్లి కుమార్,అనంతుల అలివేలు, నకిరేకంటి రమణమ్మ, యాదమ్మ,



చిట్యాలటౌన్....

చంద్రమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర జెండా తోనే పేదలకు ఉపాధి

ఈ దేశాన్ని దోచుకుంటున్న మతోన్మాదులు పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పేదలంతా ఐక్యమై సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేరడ గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసి మే 13న జరిగే ఎన్నికలలో ప్రతినిత్యం పేదల కోసమే పోరాడుతున్న ఎర్రజెండా అభ్యర్థికే మీ ఓట్లన్నీ వేసి గెలిపించడం ద్వారా ప్రజలందరి సమస్యలు తన గొంతు ద్వారా పార్లమెంటులో వినిపించడానికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కల్లూరి కుమారస్వామి, శాఖ కార్యదర్శి కందగట్ల గణేష్ ,నాయకులు కల్లూరి లక్ష్మయ్య,పిల్లలమర్రి లక్ష్మయ్య ,చిరబోయిన వెంకన్న, రూపని ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

కానుగు నరసింహ ఆశయాలు సాధిద్దాం

- సీపీఐ(ఎం)జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



సీపీఐ(ఎం) శాఖ సీనియర్ సభ్యులు కానుగు నరసింహ ఆశయాల సాధన కోసం కృషి చేద్దామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం కనగల్ మండలంలోని జీ ఎడవల్లి గ్రామంలో కానుగు నరసింహ భౌతికకాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించి మాట్లాడారు. పేదల పక్షాన పోరాడి హక్కులు సాధించేందుకు ఎర్రజెండా నాయకత్వంలో కృషి చేసిన నరసింహ మరణం పార్టీకి తీరని లోటన్నారు. మండలం లోని అనేక గ్రామాలలో పేద ప్రజల కోసం ఎర్ర జెండా పోరాటాలు నడిపి ఒదన్నారు. అనేక సమస్యలు పరిష్కార మయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడు ప్రభావతి, మండల సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి, ఎడవెల్లి గ్రామ కార్యదర్శి బిక్షం నరసింహ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయండి

- కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-తుంగతుర్తి



ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని కలెక్టర్ వెంకట్రావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని సందర్శించి ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా లక్ష మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేసినట్టు, ఐరిష్ ద్వారా రైతుల ధాన్యం కొనుగోలు చేసే విషయంలో సందేహం లేదని మొబైల్ ఓటీపీ ద్వారా అమ్ముకోవచ్చని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారుల పర్యవేక్షణతో ధాన్యం కొనుగోలుకేంద్రాలు నడుస్తున్నాయని, ఈసారి ఆర్టీవో సహకారంతో 40 టన్నుల ధాన్యాన్ని రవాణా చేసే లారీలను ఏర్పాటు చేశామన్నారు. ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా అడిషనల్ కలెక్టర్ బీఎస్.లత, తహసీల్దార్ రమణారెడ్డి, ఏపీఎం పొడిశెట్టి నర్సయ్య, వీబీకేలు నర్మద, లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి వేడుకల్లో ..ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆలేరు మండలంలోని పలు గ్రామాలలో, పట్టణంలో భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తమలపాకులతో దండలు వేశారు. సీతారామ, ఆంజనేయ స్వాముల స్మరిస్తూ హనుమాన్ ఆలయాల చుట్టూ ప్రదక్షిణాన నిర్వహించారు. గోత్రనామాలతో అర్చన నిర్వహించారు. సుందరాకాండ పాటించారు. తీర్థ ప్రసాదాలు నైవేద్యంగా హనుమాన్కు సమర్పించి భక్తులకు పంచారు. ప్రత్యేక పూజలలో రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని భక్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలేరు ప్రధాన వీధులలో వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై హనుమాన్ రథయాత్ర అంగరంగ వైభవంగా భక్తులు నిర్వహించారు. విద్యుత్ దీపాల కాంతిలో భక్తులు నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నారాయణగూడెం పీఏసీఎస్ ధాన్యం తూకంలో మాయాజాలం

- దోపిడీకిపాల్పడుతున్న పీఏసీఎస్ నిర్వాహకులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని నారాయణగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో అనంతారం గ్రామంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకాల మాయాజాలం కొనసాగుతుంది. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలుకేంద్రాలలో ప్రభుత్వఅధికారులు చెప్పిన నిబంధనల ప్రకారం తేమశాతం 17 ఉండే విధంగా ధాన్యాన్ని కొనుగోలుకేంద్రాలు పీఏసీఎస్,ఐకేపీ కేంద్రాలకు రైతులు తీసుకొస్తున్నారు.అయితే పీఏసీఎస్ ధాన్యం కేంద్రంలో తూకంలో మోసం చేస్తూ 40 కేజీల బస్తాకు 41 కేజీ 100 గ్రాములు తూకం వేసి రైతులకు 40 కేజీలకు లెక్క కట్టి ఇస్తున్నారని నాగులపాటిఅన్నారం, అనంతారం, నారాయణగూడెం గ్రామాలకు చెందిన రైతులు వాపోతున్నారు బస్తాకు కేజీ 100 గ్రాములు అదనంగా తూకం ఎందుకు వేసుకుంటున్నారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17శాతం తేమ ఉన్న ధాన్యాన్ని తీసుకొచ్చామని నిర్వాహకులను అడిగితే ' మీ ఇష్టం అయితే అమ్మండి.. లేకపోతే ధాన్యం తీసుకొని వెళ్లాలని' బెదిరిస్తున్నారని వాపోతున్నారు.అందరివి అలాగే వేస్తున్నామని చెప్పడంతో దిక్కుతోచని పరిస్థితిలో ధాన్యాన్ని అమ్ముతున్నామని రైతులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి తూకంలో జరుగుతున్న మాయాజాలాన్ని పరిశీలించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

అందుకే అధికంగా కాంటా

పీఏసీఎస్ సెక్రెటరీ- సైదులు

తూకం అదనంగా వేస్తున్న మాట వాస్తవమే.ఎండ తీవ్రత



ఎక్కువగా ఉండడం వలన ప్రతి లారీకి వేబిడ్జి 60 కేజీల నుండి 100 కేజీల తరుగు వస్తున్నందున ధాన్యం అదనంగా కాంటా వేస్తున్నాం.

తెలంగాణను కాపాడుకో వడం అందరి బాధ్యత

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



ఎంతోమంది అమరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకో వడం మన అందరిబాధ్యత అని ఎంఎల్సీ ఎంసీ కోటిరెడ్డి పార్టీ శ్రేణులకు పులుపు నీచ్చారు.పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాత్రి ఎ పెద్దవూర మండల కేంద్రం లో నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎంపీ. అభ్యర్థి కంచర్లకృష్ణారెడ్డి దుర్గ ఆలయం లో దేవాలయం లో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు.నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని మండల కేంద్రంలో అభ్యర్థి కృష్ణారెడ్డి తో కలిసి రోడ్ షో నిర్వహించారు .అనంతరం మాట్లాడుతూనాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో నీళ్ల వున్నా ఇవ్వకుండా పంటలు ఎండబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ నాయకులదని విమర్శలు చేశారు. కేసీఆర్ అడుగు బయట పెట్టగానే కాంగ్రెస్ నేతలలో భయం పట్టుకుందని అన్నారు. రైతుల తరఫున కొట్లాడే ఏకైక నాయకుడు కేసీఆర్ మాత్రమే అని గుర్తు చేశారు.వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తెలంగాణ హక్కులను కాపాడుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కృష్ణారెడ్డికి ఓటేసి గెలిపిస్తే పార్లమెంట్లో తెలంగాణ వాదం వినిపిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపి చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, మాజీ ట్రై కార్ ఛైర్మెన్ ఇస్లావత్ రామ చంద్ర నాయక్,జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి,రాష్ట్ర నాయకులు తిప్పన విజయసింహ రెడ్డి,ఎస్ కే అబ్బాస్, మండల అధ్యక్షులు జాటావత్ రవి నాయక్,తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓట హక్కును వినియోగించుకోవాలని ఎస్సై జూకూరు సైదులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల, తాళ్లసింగారం గ్రామాలలో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి భరోసా కల్పిస్తూ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరెడ్డి,20 మంది సీఐఎస్ఎఫ్ ఫోర్స్ సభ్యులు, పోలీస్‌స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



అకాల వర్షాలతో రైతంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున రామన్నపేట మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అన్నారు. సిరిపురం ఐకేపి కేంద్రంలో మంగళవారం ధాన్యం కొనుగోళ్లను పరిశీలించి మాట్లాడారు. వాతావరణంలో మార్పులు వచ్చి వర్షాలు, ఈదురు గాలులకు పండించిన దాన్యం నేలపాలవుతుందన్నారు. గన్నీ బ్యాగుల కొరత మూలంగా కొనుగోలు వేగవంతం జరగడంలేదన్నారు. సంబందింత జిల్లా, మండల అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పిఏసిఎస్, ఐకేపి వారు మిల్లు యాజమాన్యాలతో కుమ్మక్కై ఎ గ్రేడుగా పరిగణించాల్సిన దాన్యాన్ని బి గ్రేడుగా పరిగణిస్తూ రైతులకు నష్టం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు ప్రతీ సంవత్సరం రైతులు ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకోకపోవడం సరికాదన్నారు. తూకం వేసిన 48 గంటల లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలన్నారు. ఇప్పటికి బి గ్రేడ్ గా గుర్తించిన దాన్యానికి ఏ గ్రేడ్ గా గుర్తించి ఐకేపి కేంద్రాలను క్షేత స్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు బల్గూరి అంజయ్య, ఎంపిటిసి బడుగు రమేష్, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, రైతులు దాడి సుభాష్ రెడ్డి, కట్ట లక్ష్మారెడ్డి, కె.యాదగిరి రెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

వేసవిలో పశుయాజమాన్యంపై అవగాహన



నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని యర్రవరం గ్రామంలో మంగళవారం పశు వైద్య, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో వేసవిలో పశు యాజమాన్యంపై రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ నాగేంద్రబాబు మాట్లాడుతూ పాడిరైతులు ఈ వేసవిలో పాడి పశు వులసంరక్షణలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.గేదెలను మేతకు ఉదయం 11గంటల వరకు సాయంత్రం ఐదు నుండి 8గంటల వరకు మేతకు తీసుకెళ్లాలని సూచించారు.వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రతలు ఉన్నందున గేదెలను తడపడం, కడగడం, వాటికి తాగునీరు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని పేర్కొన్నారు.పాడిగేదెలు, సంకరజాతి ఆవులు, దూడలు వంటి ఖరీదైన ఆవులను మధ్యాహ్నంవేళలో చల్లని పాకలలో చెట్లనీడల్లో ఉంచాలన్నారు.రాత్రివేళలో పశువులను ప్రధాన రహదారులపై వదిలినట్టయితే రోడ్డుప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు.రైతులు వేసవిలో పశుసంరక్షణ కోసం తగిన జాగ్రత్తలు పాటించాలి కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు నెట్టంనాగయ్య కోదండరామయ్య నాగులమీరా, వీరబాబు, పాల్గొన్నారు.

ఆంగ్ల భాష, పుస్తక అధ్యయనం ప్రాముఖ్యతపై సదస్సు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రపంచ పుస్తక దినోత్సవం, ఆంగ్ల భాషా దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకాల్వాడ గ్రంథాలయంలో ఇంగ్లీషు లాంగ్వేజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆంగ్లభాష, పుస్తక అధ్యయనం ప్రాముఖ్యతపై మంగళవారం సదస్సు నిర్వహించారు. పాఠశాల ముగింపు సందర్భంగా వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవడం కోసం విద్యార్థులు భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం కోసం చదవాల్సిన పుస్తకాల గురించి ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎం అనిల్ కుమార్, ఉమాశంకర్ జియావుద్దీన్ సైదమ్మ అనిత సైదులుట లీగల్ లిటరసీ క్లబ్ ప్రభాకర్ విద్యార్థులకు ప్రపంచ పుస్తక దినోత్సవ సందర్భంగా మంచి పుస్తకం వారు ప్రచురించిన బాల సాహిత్య పుస్తకాలను బహుకరించారు.



ప్రధానో పాధ్యాయులు కరుణాకర్రెడ్డి మాట్లాడుతూ పుస్తకం ఆవశ్యకతను ఇంగ్లీష్ ప్రాముఖ్యతను వివరించారు. ఆంగ్లాన్ని ఇష్టపడి నేర్చుకోవడం ద్వారా ప్రపంచ విజ్ఞానాన్ని సులభంగా పొందవచ్చున్నారు వేసవి సెలవులను వృధా చేసుకోకుండా ఇతర పుస్తకాలను, కథలను, కవిత్వాన్ని ఇతర సాహిత్యాన్ని సెలవుల్లో అధ్యయనం చేయడానికి విద్యార్థులు ప్రయత్నించాలని ఆంగ్లో పాధ్యాయులు జియావుద్దీన్, సైదులు, ఉమాశంకర్, సైదమ్మ, అనిత, ప్రభాకర్లు విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల రీసెంట్ రిఫ్లెక్షన్ కార్యక్రమంలో ఆంగ్ల భాషలో కవిత్వం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

రూ.లక్ష ఆర్థిక సాయం

నవతెలంగాణ-చండూరు



శ్రీ సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబమైన చండూరు మండలంలోని దుబ్బగూడం గ్రామానికి చెందిన పెళ్లి కూతురుకి చండూరు మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం చేతుల మీదుగా లక్ష రూపాయలు కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు అందజేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు,ఉడతల పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు చండూరు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామి కల్యాణ మహోత్సవం



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మండల పరిధిలోని చెన్నంనేనిపల్లి గ్రామంలో మంగళవారం సీతారాముల, చెన్నకేశవ స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి హాజరై స్వామివారి కల్యాణ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి ,అశ్విన్ రెడ్డి, మంగ్యా నాయక్, రాజు రెడ్డి, నిరంజన్ గౌడ్, మల్లయ్య, కొండలు ,శ్రీనయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గుట్ట హుండీ ఆదాయం రూ.2.3 కోట్లు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి 28 రోజుల హుండీ ఆదాయం రూ. 2,30,76,344 (రెండు కోట్ల ముప్పై లక్షల డెబ్బై ఆరు వేల మూడు వందల నలభై నాలుగు రూపాయలు) వచ్చినట్లు ఈఓ బాస్కర్ రావు తెలిపారు. మంగళవారం హుండిలను లెక్కించారు. మిశ్రమ బంగారము నూటానలభై ఏడు గ్రాములు, మిశ్రమవెండి నాలుగు కిలోల తొమ్మిది వందల గ్రాములు, విదేశీ రూపాయలు అమెరికా 753 డాలర్లు, ఇంగ్లాండ్-45 పౌండ్స్, యూఏఈ-230 దిరమ్స్, మలేసియా - 10 రింగిట్స్ యూరోప్ 10 యూరో, నేపాల్ - 10 రుపీస్, కెనడా 180 డాలర్స్, భూటాన్- 12, సౌదీ అరేబియన్ 53 రియల్, సింగపూర్ 11 డాలర్స్, ఇండోనేషియా 50,000 శ్రీలంక 100, స్వీడన్ 20 క్రోనా వచ్చినట్లు ఈఓ వివరించారు.

మట్టిని అక్రమంగా తరలిస్తే క్రిమినల్‌కేసులు నమోదు చేయండి

కలెక్టర్ ఎస్.వెంకటరావు

అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో చెరువుల్లో అక్రమంగా మట్టిని తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ ఎస్.వెంకట్రావు హెచ్చరించారు. జిల్లాలో అక్రమంగా చెరువుల నుండి మట్టి తరలించడంపై కలెక్టర్‌కు ఫిర్యాదు వెళ్లడంతో మంగళవారం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ శాఖల సమన్వయంతో అక్రమ మట్టి తరలింపును అడ్డుకుంటామన్నారు. జిల్లాలో అక్రమంగా మట్టి తరలిస్తే ఉపేక్షించేది లేదని, భాద్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, మైనింగ్ శాఖల అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.

సేవాదళ్ నకరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా రమేష్

నవతెలంగాణ-రామన్నపేట



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ నకిరేకల్ ఇన్‌చార్జిగా రామన్నపేట మండల కేంద్రానికి చెందిన మోటే రమేష్‌ను మంగళవారం నిర్వహించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సర్వసభ సమావేశంలో నియమిస్తూ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భగా మోటే రమేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మండల కాంగ్రెసు నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | ఏప్రిల్ 24. 2024 | www.navatelangana.com

చిన్నారులను ఆశీర్వదించిన మంత్రి, ఎమ్మెల్యే



నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని చిన్నకాపర్తి గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి వెంకన్న కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం మంగళవారం నిర్వహించగా రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ముందుగా మంత్రికి ఎమ్మెల్యేకి మండల కమిటీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, జిల్లా కాంగ్రెస్ నాయకులు దేవదాస్, కంచర్ల వెంకటరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లింగయ్య మృతి గీతసంఘానికి తీరనిలోటు

- కల్లుగీత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన గీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు ఐతబోయిన లింగయ్య మృతి సంఘానికి తీరని లోటని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. నిరంతరం సంఘం కొరకు పాటుపడుతూ వారి గ్రామంలో కాకుండా చుట్టుపక్కల గ్రామాలలో కూడా తిరుగుతూ సంఘాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేశారన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బోడ సైదులు, బోడ పరుశరాములు, వివిధ సంఘాల నాయకులు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, ధనియాకుల శ్రీనివాస్, కుటుంబ సభ్యులు ఐతబోయిన వెంకన్న, ఐతబోయినసత్యం, ఐతబోయిన పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఎవరి ధీమా వారిదే

- భారీ మెజార్టీపై గురిపెట్టిన కాంగ్రెస్
- కాంగ్రెస్‌ను ఓవర్ టెక్ చేసేందుకు గులాబీ ప్రణాళిక
- నియోజకవర్గాల వారీగా కాంగ్రెస్,బీఆర్ఎస్ సన్నాహక సమావేశాలు,
- ప్రచారంలో దూసుకుపోతున్న సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్
- నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాల్లో హోరాహోరీ
- నేడు మిర్యాలగూడ,సూర్యాపేటకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాక
- ఉమ్మడి జిల్లాలో రాజుకుంటున్న రాజకీయాలు

నవతెలంగాణ-సూర్యాపేట

లోక్‌సభ సమరాంగణం సిద్ధమైంది.ఏ పార్టీ నుండి ఎవరు బరిలో నిలవనున్నారో తేటతెల్లమైంది. ప్రధానంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ(ఎం), బీజేపీ అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఇప్పటికే ఇందులో చాలామంది నామినేషన్లు కూడా దాఖలు చేశారు.మరికొంతమంది 25 వ తేదీ చివరిరోజు కావడంతో భారీఎత్తున నామినేషన్లు వేయనున్నారు.అనంతరం అభ్యర్థులు ప్రచారం వైపు దృష్టి సారించి విజయమేలక్ష్యంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన ఓట్లను పార్టీలు నియోజకవర్గాల వారీగా విశ్లేషించుకుంటున్నారు. మనకు వచ్చిన ఓట్లు ఎన్ని..? ప్రత్యర్థి పార్టీకి వచ్చిన ఓట్లు ఎన్ని..? తదితర గణాంకాలను బేరీజు వేసుకుంటున్నారు. బలం ఏంటి, బలహీనతలు ఏంటి... అనేది పరిశీలించుకుంటున్నారు. అదేవిధంగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తూ కులాలు, వర్గాలు మద్దతును కూడగట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.మొత్తంగా రెండు పార్లమెంట్ నియోజకవర్గాల్లో విజయావకాశాలపై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాల పరిధి ఉండగా కాంగ్రెస్,బీఆర్ఎస్, సీపీఐఎం, బీజేపీ అభ్యర్థులకు మధ్య పోటీ రసవత్తరంగా మారనున్నది.ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో అభ్యర్థుల మధ్య హోరాహోరీగా పోరుకు రంగం సిద్ధమైంది. ప్రధానంగా ఈ ఎన్నికలను ప్రధాన పార్టీలన్నీ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పోటీ తీవ్రంగా మారే అవకాశం ఉంది. పోరాటాల పురిటిగడ్డ అయినా ఉమ్మడి నల్లగొండ జిల్లా అటు భువనగిరి, ఇటు నల్లగొండ స్థానాలకు పోటీ జరుగుతుంది. ఈ రెండు పార్లమెంటు నియోజకవర్గాలకు నల్గొండ కేంద్రబిందువుగా తెలుస్తుంది. ప్రధానంగా రెండు పార్లమెంట్ ఎన్నికల వేడి జిల్లాలో రాజుకుంది.నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల బరిలో అధికార పార్టీ నుండి రఘువీర్‌రెడ్డి, బీఆర్ఎస్ నుండి కంచర్ల కృష్ణారెడ్డి, బీజేపీ నుండి సైదిరెడ్డి పోటీలో వున్నారు. ఇక భువనగిరి పార్లమెంట్‌కు కాంగ్రెస్ నుండి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, సీపీఐఎం నుండి జహంగీర్,బీఆర్ఎస్ నుండి క్యామ మల్లేష్,బీజేపీ నుంచి బూర నర్సయ్యగౌడ్ బరిలో ఉన్నారు. కాగా బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ తప్పితే రెండు పార్లమెంట్ స్థానాల్లో పోటీదారులు రఘువీర్‌రెడ్డి, సైదిరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, జహంగీర్, మల్లేష్ లు పాత వారైనప్పటికీ ఎంపీగా పోటీ చేయడం ఇదే ప్రథమం. ఈ ఎన్నికలు కూడా కొత్తవి కానున్నాయి. ఉమ్మడి జిల్లాలో భారీ మెజార్టీ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రణాళికలు రచిస్తుంది. ప్రధానంగా 11 మంది ఎమ్మెల్యేలు అధికంగా ఉండటంతో విజయం తమదేనని ధీమాలో ఆ పార్టీ ఉంది. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీకి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ప్రధానంగా ఇద్దరూ అభ్యర్థులు ఎంపీలుగా పోటీ చేయడం కొత్త అయినప్పటికీ అటు నల్గొండ ఇటు భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఎమ్మెల్యేలు అధికంగా ఉండటంతో విజయం తథ్యం అని ధీమాలో వున్నారు. ఈ క్రమంలో ప్రధానంగా నల్లగొండ పార్లమెంట్ పరిధిలో రఘువీర్‌రెడ్డి విజయం



కోసం సీనియర్ నాయకులు జానారెడ్డితో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు దామోదర్‌రెడ్డి కృషి చేస్తున్నారు. భువనగిరిలో మాత్రం కిరణ్‌కుమార్‌రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు ఆయన సోదరుడు రాజగోపాల్‌రెడ్డి,ఎమ్మెల్యేలు గెలుపుకోసం కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఉమ్మడి జిల్లాలోని రెండు చోట్ల ప్రియాంకగాంధీతో సభను ఏర్పాటు చేసే అవకాశం ఉన్నది.ఇకపోతే ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ పరిస్థితి దయనీయంగా ఉన్నది. అసెంబ్లీ ఎన్నికలలో పరాజయంతో పాటు నియోజకవర్గాలలో నాయకత్వలోపంతో పార్టీ నుండి భారీ వలసలతో ఆ పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల మార్పిడి జరుగుతుందా..? లేదా..? అని అనుమానం వారిలో నెలకొంది. ప్రధానంగా కొత్త అభ్యర్థులు బరిలో ఉండటంతో అధికార పార్టీని ఢీ కొని సత్తా చాటుతా రా అనే విషయం చర్చనీయాంశంగా మారింది. ఇది గాక పార్టీలో గ్రూపు విభేదాలు కూడా అభ్యర్థులకు ఇబ్బందికరంగా మారనున్నది.ఇది గాక రెండు పార్లమెంట్ స్థానాలకు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. గెలుపు బాధ్యతలను మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ఆయనపైనే పెట్టడంతో ఉమ్మడి జిల్లాలోని ఇరువురు అభ్యర్థులను తీసుకొని వేర్వేరుగా నియోజకవర్గాలలో నియోజకవర్గ స్థాయి సమావేశాలను ఏర్పాటు చేసి కార్యక్రమంతో పాటు అభ్యర్థుల పరిచయ కార్యక్రమంతో పాటు కాంగ్రెస్ లోపాలను ఎకరువు పెడుతున్నారు.ఇప్పటికే జగదీశ్‌రెడ్డి ఉమ్మడి జిల్లాలో నియోజకవర్గ స్థాయి సమావేశాలను ఏర్పాటు చేసి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. అదేవిధంగా కేసీఆర్ పాల్గొనే రోడ్‌షోలను ఖరారు చేశారు.అందులో భాగంగానే బుధవారం మిర్యాలగూడలో, సూర్యాపేటలలో జరిగే రోడ్‌షోలలో కేసీఆర్ పాల్గొననున్నారు.సూర్యాపేటలో రాత్రి బస చేసిన తర్వాత భువనగిరి పార్లమెంట్ పరిధిలోని తుంగతుర్తి,జనగామ లో పాల్గొని అదే రోజు భువనగిరిలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. ఇదిలా ఉండగా సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ బరిలో ఉన్న జహంగీర్ భారీ ఎత్తున నామినేషన్ వేసిన విషయం తెల్సిందే. అనంతరం నిర్వహించిన సభలో పొలిట్ బ్యూరో సభ్యులు రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,మల్లు లక్ష్మీ తదితరులు జహంగీర్‌కు మద్దతుగా ప్రసంగించారు.ఈ సభ ఇచ్చిన బూస్టింగ్ తో ప్రజల్లో జహంగీర్ మద్దతు కూడగట్టుకుంటున్నారు. ఒకప్పటి కమ్యూనిస్టుల కంచు కోట అయిన భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని దక్కించుకునేందుకు సీపీఐఎం వినూత్నమైన ఎత్తుగడలతో ముందుకెళ్తుంది.అదేవిధంగా బీజేపీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ ఎంపీగా ఉన్న సమయంలో నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని అపవాదు ఉన్నది.ఇదిగాక బీజేపీకి ఓటు బ్యాంకు లేకపోవడంతో ఆయనకు ఎదురీత తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.ఈ క్రమంలో ఇక్కడ కాంగ్రెస్, సీపీఐ(ఎం), బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్యే హోరాహోరీ పోరు నడిచే అవకాశం ఉంది.కాగా గురువారంతో నామినేషన్లు ఘట్టం ముగియనుంది.ఉపసంహరణల అనంతరం నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాల్లో అభ్యర్థుల మధ్య హోరాహోరీ పోటీ ఉండనున్నది.

ఒకే రోజు 17 నామినేషన్‌లు దాఖలు



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో పలువురు స్వతంత్ర అభ్యర్థులతో పాటు సీపీఐ(ఎం), బీజేపీ అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి హనుమంతు కె జెండగేకు అందజేశారు. 17 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో అత్యధిక మంది స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా జంగ సుజాత రెండు సెట్లతో తన నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా ఊదరి మల్లేష్ మూడో సెట్ నామినేషన్, స్వతంత్ర అభ్యర్థిగా పోతుల యాదగిరి ఒక సెట్ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు స్వతంత్ర అభ్యర్థిగా ఆరూరి వెంకటేష్ ఒక సెట్టు నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. కారింగుల యాదగిరి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. సీపీఐ(ఎం) అభ్యర్థిగా బి అనురాధ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. సీపీఐ(ఎం) అభ్యర్థిగా ఎండి జహంగీర్ రెండవ సెట్, మూడో సెట్ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. విముక్తి చిరుతల కక్షి పార్టీ అభ్యర్థిగా ఎర్ర సూర్యం ఒక సెట్ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. బహుజన ముక్తి పార్టీ అభ్యర్థిగా పెంట రమేష్ రెండవ సెట్ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా రేకల సైదులు రెండవ సెట్ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. బహుజన లెఫ్ట్ ఫ్రంట్ పార్టీ అభ్యర్థిగా నూనె వెంకటస్వామి ఒక సెట్ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. బ్లూ ఇండియా పార్టీ అభ్యర్థిగా డప్పు వీరస్వామి ఒక సెట్ నామినేషన్ పత్రాన్ని నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ రెండవ సెట్ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అభ్యర్థిగా ఉంద్యాల సదానంద రెడ్డి మూడో సెట్ నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థిగా బొల్లారం బాలరాజు ఒక సెట్ నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థిగా బూషపాక వెంకటయ్య ఒక సెట్ నామినేషన్ వేశారు. ఆధార్ పార్టీ అభ్యర్థిగా తాళ్లపల్లి రమేష్ గౌడ్ ఒక సెట్ నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థిగా సంజీవులు ఒక సెట్ నామినేషన్ వేశారు.

ఉపాధిహామీ పనులపై సమీక్షా సమావేశం



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ చట్టంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాల ఉపాధి హామీ పథకంపై యాదాద్రిభువనగిరి జిల్లా పరిషత్ సీఈవో ఎస్ శోభారాణి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎండాకాలంలో ఉపాధి హామీ పనుల సమీక్షపై మండలాల్లో వివిధ అధికారులతో మాట్లాడి గ్రౌండింగ్ నిర్వహించారు. ఉపాధి హామీ పనులలో కూలీలను రోజువారిగా ప్రతిరోజు ఒక కూలికి రూ.300 రూపాయలు వచ్చేటట్టు చొరవ తీసుకోవాలన్నారు. పని ప్రదేశంలో సౌకర్యాల కల్పనపట్ల చర్చించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ సురేష్ చౌటుప్పల్ నారాయణపురం మండలాల ఎంపీడీవోలు బి. సందీప్ కుమార్ కే.ప్రమోద్ కుమార్ ఎంపీఓలు కే. నరసింహారావు పి.జనార్దన్ రెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మహేష్ ఏపీవోలు ఈశ్వరయ్య, ప్రశాంతి ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలన పట్ల ఆకర్షితులై చేరికలు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-బొమ్మలరామారం

కాంగ్రెస్ పాలన పట్ల ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ లో చేరుతున్నారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని మార్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఈదులకంటి రాజిరెడ్డి, తాజా మాజీ ఉప సర్పంచ్ తత్తరి అశోక్, బీ ఆర్ఎస్ సీనియర్ నాయకులు చోటే మియా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఈదులకంటి రాజిరెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రెడ్డి,మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్, బొబ్బిలి నర్సిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, గ్రామ శాఖ రాజేష్ పైలెట్, నాయకులు రామిడి రాంరెడ్డి, ఈదులకంటి దయాకర్ రెడ్డి, ముద్దం శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్ అన్నారు. ఆలేరు పట్టణంలో మంగళవారం పార్టీ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ ఐకెపి సెంటర్ దగ్గర, మార్కెట్లలో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. లారీలు రాకపోవడంతో రైతులు పడిగాపులు కాస్తూ ఉండిపోతున్నారని పేర్కొన్నారు. ఐకెపి సెంటర్ దగ్గర ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి రైతు ఖాతాలో డబ్బులు జమ చేయాలని మార్కెట్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో చౌడబోయిన కనకయ్య, తెడ్డు ఆంజనేయులు, యాదబ్బాక కిష్టయ్య అంజయ్య, యాదగిరి, మల్లయ్య పాల్గొన్నారు.

బీరప్ప కామరతి ఉత్సవాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి



నవతెలంగాణ-రాజపేట

మండలం పరిధిలోని దూది వెంకటాపురం గ్రామంలో జరుగుతున్న బీరప్ప కామరతి కళ్యాణోత్సవ జాతర కార్యక్రమంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, బూడిద బిక్షమయ్యగౌడ్, జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, చింతల వెంకటేశ్వర రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి రామ్ రెడ్డి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిలా భాస్కర్ గౌడ్, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షర్బు తిరుమలేశ, రాజపేట మండల మహిళా విభాగమ అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఎర్రగోకుల జస్వంత్, మాజీ ప్రజాప్రతినిధుల పోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, తాజా మాజీ జాల సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, బోనాల వెంకటేశం, బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు రేగు సిద్దులు, రామిండ్ల నరేందర్, కృష్ణ ఉన్నారు.

రైల్వేగేట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో గత నాలుగు సంవత్సరాల కాలం నుండి పెండింగ్లో ఉన్న ఆలేరు రైల్వే గేట్ అండర్ పాస్ పెండింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం సాయంత్రం పనులు పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. గత నాలుగు సంవత్సరాల కాలం నుండి రైల్వే గేటు మూసి ఉండడంతో పాటు, అండర్ పాస్ నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో ఆలేరు పట్టణ మరియు నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతిని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే వెంట మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎజాజు, ఉప్పలయ్య, లోకేష్, సంపత్ ఉన్నారు.

కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు సాయంత్రం 6 గంటలకు సూర్యాపేట జిల్లాకేంద్రంలో జరిగే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ కోరారు.మంగళవారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు,మహిళలు, యువత,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేసీఆర్‌కు స్వాగతం పలకాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బత్తులసాయిలుగౌడ్, నాయకులు చూడిలింగారెడ్డి, గాజులతిరుమలరావు, బిక్కిబుచ్చయ్యగౌడ్, విద్యాసాగర్, విజయ్, సైదులుగౌడ్, పాల్గొన్నారు.

సెయింట్ జేకార్యస్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్‌డే

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని జాలగ్రామంలోని సెయింట్ జేకార్యస్ హైస్కూల్‌లో యూకేజీ మరియు 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిషప్ జాన్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువు యొక్క గొప్పదనాన్ని తెలియజేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ తిమోతి జాన్ గొల్లపల్లి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి, కౌంట్ సభ్యులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: మండలంలోని సర్వేలు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల గ్రాడ్యుయేషన్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ నిర్మల హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గర్భిణులు, చిన్న పిల్లల తల్లులు అంగన్వాడీ కేంద్రాల సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలకు అందించే ఆహారంలో బలమైనటువంటి పౌష్టిక ఆహార పదార్థాలు ఉంటాయన్నారు. దీంతో చిన్నారులు బలంగా తయారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఈసం దేవిక, కట్టెల సత్తమ్మ,శైలజ, చిన్నపిల్లల తల్లులు పాల్గొన్నారు.

విద్యార్థినులను అభినందించిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

2024-25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి కోసం ప్రాథమికోన్నత పాఠశాల శివనేనిగూడెం నుండి ముగ్గురు విద్యార్థులు రుద్రవరం నక్షత్ర, రుద్రవరం నిత్యశ్రీ, రుద్రవరం మోక్షిత్ గురుకుల పాఠశాల కట్టంగూరుకు ఎంపికయ్యారు. మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ మోహన్ రెడ్డి , ఉపాధ్యాయులు పగిడిపాటి నర్సింహ, నర్రా నరేందర్ రెడ్డి, సలివోజు వెంకటాచారి, విద్యార్థుల తండ్రులు రుద్రవరం దశరథ,మల్లేశ్ అభినందనలు తెలిపారు.

ప్రజాసంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న మోడీ

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

కేంద్రంలో పదేండ్ల పాలన కొనసాగించిన ప్రధాని మోడీ



ప్రజా సంపదను కొల్లగొట్టి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు.మంగళవారం మండలకేంద్రంలో నిర్వహిస్తున్న భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ నిరంతరం స్థానిక ప్రజాసమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఎండి జహంగీర్‌కు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీలకే కట్టబెట్టి అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేట్‌పరం చేసిన మోడీని, మతతత్వ బీజేపీని ఓడించాలని కోరారు. అవకాశవాద రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్‌ను ఓడించాలని కోరారు. నియోజకవర్గంలో ధన, ప్రజాబలానికి మధ్య జరిగే పోటీలు ప్రజా ఫలం ఉన్న పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ప్రజా సమస్యలపై పోరాడే అభ్యర్థి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గసభ్యురాలు మల్లులక్ష్మీ, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కేవీ నుండి సీఐటీయూలో చేరిక



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గం లోని డిండి, కొండమల్లేపల్లి ,దేవరకొండ మండలంలోని బీ రావు ఆర్ఎస్ కెవి అనుబంధ సంఘాలైన రైస్ మిల్లు, హమాలీ కార్మికులు, మిల్లు డ్రైవర్సు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఐకెపి వివో ఏలు 200 మంది కార్మికులు ఓడపల్లి యాదగిరి ,రవి, బి.ఆర్.ఎస్.కె వీ కి రాజీనామా చేసి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి సమక్షంలో మంగళవారం సీఐటీయూలో చేరారు. 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్‌కేవీ కార్మికుల ఉద్యోగుల హక్కుల కోసం పోరాడుతూ కనీస వేతనాలు, సంక్షేమాలు అందజేయకుండా కార్మికులను పట్టించుకోలేదని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ఆరోపించారు. ఐకెపి వివో ఏలు, చిరు ఉద్యోగులతో వెట్టి చాకిరి చేయిస్తూ చాలా తక్కువ వేతనాలు తో శ్రమ దోపిడీ చేశారని వారు అన్నారు. భవన నిర్మాణం కార్మికుల సంక్షేమం బోర్డు లో కోట్ల రూపాయల కుంభకోణంపై విచారణ జరపాలన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో గత నాలుగైదు సంవత్సరాల నుండి భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోయారని, సంక్షేమ బోర్డు నుండి క్లైమ్ చేస్తూ కోట్ల రూపాయలు కుంభకోణం జరిగినట్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, నాగటి నాగరాజు, బిజిలీ లింగయ్య, పర్వత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్లగొండ మండలం చెన్నుగూడెం, దమ్మన్నగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు మంగళవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి కండువాలకు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ,నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఎంపీటీసీ జాకిర తాజుద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు మర్రి సైదులు, సీనియర్ నాయకులు సతీష్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట రాకేష్, కొండల్, శ్రీను, దుబ్బాక ప్రవీణ్,కిషన్,శంకర్, ఈర్ల స్వామి, ఆరెళ్ల సైదులు, నక్క నరసింహ, ఈర్ల నరేష్, కే.శంకర్ ఉన్నారు.